ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



## పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -233 | పేజీలు - 12 | వెల - 03/- | బుధవారం 3 డిసెంబర్ 2025


# డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా

## విద్యుత్ ఉత్పత్తి, పంపిణీపై సిఎం చంద్రబాబు సమీక్ష

**ఆర్టీసీకి మరో వెయ్యి ఇవి బస్సులు**


**అందకు అనుగుణంగా ఛార్జింగ్ స్టేషన్లు**

**కొనుగోళ్ల భారం తగ్గేలా ఎంవోయూలు**

**గత ప్రభుత్వం తీరుతో 9వేల కోట్ల భారం**

**విద్యుత్ పొందుపుపై ప్రజల్లో అవగాహన**





**అమరావతి,డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** ఆర్టీసీకి మరో వెయ్యి ఈవీ బస్సులు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి.మిగతా 2లో...



## తుఫాను వల్ల నష్టం

# ఆదుకోండి

## అమిత్ షాతో లోకేశ్ తదితరుల భేటీ

**మొంథా తుఫాన్ నష్టంపై వివరణ**

**త్వరగా సాయం కోరిన లోకేశ్**

**ఏవియేషన్ సిటీపై జిఎంఆర్ తో చర్చ**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** మొంథా తుఫాన్ ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్నే మిగిల్చింది.. ఇప్పటికే ప్రాథమిక అంచనాలపై కేంద్రానికి నివేదిక చేరగా.. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో భారీ నష్టం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో తుపాను నష్టాలపై మంత్రి నారా లోకేష్ పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మంత్రి లోకేష్, రాష్ట్ర హోంమంత్రి అనిత ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావం, పునరావాస చర్యలు, నష్టపరిహారం అవసరాలపై సమగ్ర వివరాలు లోకేష్ అందించారు. తుపాను వల్ల మొత్తం రూ.6,352 కోట్ల నష్టం జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నివేదికలో పేర్కొందిమిగతా 2లో...

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

**ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదిని మండిపడ్డ విపక్షం**

**దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్**

**అసవరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి మిగతా 2లో...

# ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

**8న వందేమాతరం..9న ఎన్నికల సంస్కరణలపై చర్చ**

**స్పీకర్ సమక్షంలో అఖిలపక్ష భేటీలో విపక్షాల అంగీకారం**



న్యూఢిల్లీ,డిసెంబర్ 2
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చకు కేంద్రం అంగీకరించింది. అయితే ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనుంది. ఈ మేరకు స్పీకర్ ఓం బిర్లా మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో కేంద్రం, మిగతా 2లో...

# ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరు మార్పు

**సేవాతీర్థ్ గా మారుస్తూ కేంద్రం ఉత్తర్వులు**

**రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు**



# మోదీని ఆహ్వానించనున్న రేవంత్ రెడ్డి

**చంద్రబాబుకు కోమటిరెడ్డి ఆహ్వానం**

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు**

**అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానం**

**ఆహ్వానించే బాధ్యతలు మంత్రులకు అప్పగింత**

**ఢిల్లీ ముఖ్యమంత్రిని ఆహ్వానించనున్న ఎంపీల బృందం**



**డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించే బాధ్యతను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అప్పగించారు. సదస్సుకు ప్రధానమంత్రి సహా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను మిగతా 2లో...

# ధాన్యం రైతుల సమస్యలకు చెక్.

## అందుబాటులోకి 1967 హెల్ప్‌లైన్: మంత్రి నాదెండ్ల

**ఈ ఖరీఫ్ సీజన్‌లో 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**రైతుల ఖాతాల్లోకి రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు మంత్రి వెల్లడి**



అమరావతి,**డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విజయవాడ కానూరులోని పౌరసరఫరాల భవనంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌తో పాటు, మిగతా 2లో...

# పవన్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దు

**జనసేన పార్టీ ప్రకటన విడుదల**



అమరావతి,**డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వస్తోన్న విమర్శలపై జనసేన పార్టీ స్పందించింది. రైతులతో ముచ్చటిస్తూ చెప్పిన మాటలను వక్రీకరిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం దృష్ట్యా పవన్ కల్యాణ్ మాటలను వక్రీకరించవద్దని జనసేన పార్టీ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కోనసీమ జిల్లాలో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను పరిశీలించేందుకు అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా భాసిల్లుతున్నాయి. రాష్ట్రం విడిపోవడానికి కారణం వీటి పచ్చదనమే. నిత్యం పచ్చగా ఉంటుందని తెలంగాణ నాయకులంతా అంటారు. ఇప్పుడు కొబ్బరికి దిష్టి తగిలినట్లుంది అని పవన్ వ్యాఖ్యానించారు.

# సరికొత్త ఆవిష్కరణలకు పట్టం కడదాం

## శాస్త్ర, సాంకేతిక శాఖ సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం

**గుర్తింపు, భద్రత, ప్రోత్సాహంపై దృష్టి**

**కొత్త ఆవిష్కరణలను గుర్తించిన వెంటనే పేటెంట్**



అమరావతి,**డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** గ్రామ స్థాయిలో సరికొత్త ఆవిష్కరణలకు గుర్తింపు, భద్రత, ప్రోత్సాహం అనే అంశాలపై దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. నూతన ఆవిష్కరణలను గుర్తించి తక్షణం పేటెంట్ హక్కు కల్పించడంతోపాటు వారి ఎదుగుదలకు కావాల్సిన ప్రోత్సాహం అందించగలిగితే గ్రామ స్థాయి నుంచి కొత్త తరం మిగతా 2లో...

# చంద్రబాబు అనైతిక రాజకీయాలు

**మా ఎమ్మెల్సీలతో రాజీనామాల కుట్ర**

**మాజీమంత్రి పేర్ని నాని ఘాటు విమర్శలు**



అమరావతి,**డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** తప్పుడు రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని వైసీపీ నేత,మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వంపై మరోసారి పేర్ని నాని కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.
మిగతా 2లో...

# డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలన్నారు. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించ కుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు. ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. . ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. గత అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని అస్తవ్యస్థం చేశారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. విద్యుత్ వినియోగించకుండానే ప్రజా ధనాన్ని కంపెనీలకు చెల్లించిందని విమర్శించారు.

# తుఫాను వల్ల నష్టం ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)

.మొంథా తుపాను మొత్తం 3,109 ప్రభావిత గ్రామాల్లో ప్రభావం చూపించింది.. తుపాను తీరం దాటి సమయం: అక్టోబర్ 28 రాత్రి, కాకినాడ సమీపంలో గాలి వేగం గంటకు 100 కి.మీ వేగంతో ఉంది. అయితే, పునరావాస చర్యల్లో 1.92 లక్షల మందిని 2,471 శిబిరాలకు తరలించాం. తుఫాను అనంతరం ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున వెంటనే రూ.3,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం పంపిణీ చేసింది. అదేవిధంగా, కూలిన చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర చర్యలు చేపట్టినట్లు లోకేష్ వివరించారు. అత్యవసర అవసరాల నిమిత్తం రూ.60 కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి విడుదల చేసినట్లు తెలిపారు. ఇదిలావుంటే దిల్లీలో ఏపీ మంత్రి లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. విమానాశ్రయాల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయంగా పేరున్న జీఎంఆర్ సంస్థకు చెందిన సీనియర్ అధికారులతో మంత్రి లోకేశ్ మంగళవారం భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఎడ్యుసిటీని జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. విశాఖ ప్రాంతంలో ఏవియేషన్ ఎడ్యుసిటీ అభివృద్ధి ద్వారా విమానయాన, అంతరిక్ష, రక్షణ రంగాల.. విద్య, శిక్షణకు హబ్‌గా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకురానున్నారు. ఏవియేషన్ ఎడ్యుసిటీ ఏర్పాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి గేమ్ ఛేంజర్‌గా మారడంతో పాటు ఏపీ ఏవియేషన్ క్లస్టర్ అభివృద్ధిని వేగవంతం చేయనుంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం రైతుల సమస్యలకు చెక్.

(మొదటి పేజీ తరువాయి)'1967' టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం ఆయన కంట్రోల్ రూమ్ పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని వెల్లడించారు. ఇందుకుగాను రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు వివరించారు. ధాన్యం విక్రయ ప్రక్రియలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూసేందుకే ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చామన్నారు. రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్, టోకెన్ల జారీలో జాప్యం, తూకంలో సమస్యలు, రవాణా, గోనె సంచుల కొరత వంటి ఏ సమస్య ఉన్నా 1967 నంబర్‌కు కాల్ చేయవచ్చని మంత్రి సూచించారు. ఈ హెల్ప్‌లైన్ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుంది. ఫిర్యాదు చేసే సమయంలో రైతులు తమ ఆధార్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్, టోకెన్ నంబర్, గ్రామ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, పరిష్కారం అయ్యేవరకు అధికారులు ఫాలోఅప్ చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, అడ్మిన్ మేనేజర్ జి. శిరీష, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అనైతిక రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)చంద్రబాబు గతంలో ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను మంత్రులుగా ప్రమాణం చేయించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. మనుషులను ప్రలోభాలకు గురి చేయడంలో చంద్రబాబుకు సరితూగే వ్యక్తి లేరని విమర్శించారు. కొనుగోలుదారులను సిద్ధం చేసి, బయానాలు ఇప్పించి, నేతలను రాజీనామా చేయించేందుకు ఒత్తిడి తెస్తారని ఆరోపించారు. రాజీనామా చేసిన వారిని ఆమోదించమని సంబంధిత పార్టీలు అడగాలి, కానీ ఇక్కడ పరిస్థితి రివర్స్‌గా ఉందని అన్నారు. మా పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాలు కూడా చంద్రబాబు రాజకీయ అనైతిక క్రీడలో భాగమేనని పేర్ని నాని ఆరోపించారు. చంద్రబాబు చట్టాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో ఆరోగ్య కారణాలతో బెయిల్‌పై వచ్చారని, కానీ వెంటనే 18 గంటల ర్యాలీ నిర్వహించి, అప్పటి నుంచి ఆస్పత్రికి కూడా వెళ్లలేదని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ఉపయోగించకుండా, వైసీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టేందుకే ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అమరావతి అంశంపై కూడా ఆయన చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. అమరావతి విషయంలో రైతులను నట్టేట ముంచే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. గతంలో జగన్ శాసన రాజధాని ఇదేనని స్పష్టంగా చెప్పారు, కాని చంద్రబాబు మాత్రం అమరావతి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

# మోదీని ఆహ్వానించనున్న రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వానించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఢిల్లీ వెళుతున్న రేవంత్ రెడ్డిఉదయం 11 గంటలకు ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. తెలంగాణ రైజింగ్ 2025 సదస్సుకు ఆహ్వానం పలకనున్నారు. అనంతరం పలువురు కేంద్రమంత్రులను కలిసి వారిని కూడా ఆహ్వానించనున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులను ఆహ్వానించే బాధ్యతలను మంత్రులకు అప్పగించారు. రాష్ట్ర ఎంపీల బృందం ఢిల్లీ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రులు, గవర్నర్లను ఆహ్వానించనుంది.

**మంత్రులకు ఆహ్వాన బాధ్యతలు**కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్), ఉత్తమ్ కుమార్ రెడ్డి (జమ్మూ కశ్మీర్, గుజరాత్), దామోదర రాజనర్సింహ (పంజాబ్, హర్యానా), శ్రీధర్ బాబు (కర్ణాటక, తమిళనాడు), పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి (ఉత్తరప్రదేశ్), పొన్నం ప్రభాకర్ (రాజస్థాన్), కొండా సురేఖ (ఛత్తీస్‌గఢ్), సీతక్క (పశ్చిమ బెంగాల్), తుమ్మల నాగేశ్వరరావు (మధ్యప్రదేశ్), జూపల్లి కృష్ణారావు (అసోం), జి. వివేక్ (బీహార్), శ్రీహరి (ఒడిశా), అడ్లూరి లక్ష్మణ్ (హిమాచల్ ప్రదేశ్), అజారుద్దీన్ (మహారాష్ట్ర) ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించనున్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై చర్చకు అంగీకారం

(మొదటి పేజీ తరువాయి)

విపక్షాల మధ్య అవగాహన కుదిరింది. ఆ ప్రకారం డిసెంబర్ 8న వందేమాతరం పై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరుగనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. 'లోక్‌సభ స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దానిపై డిసెంబర్ 8 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి చర్చ జరపాలని సమావేశం నిర్ణయించింది. అలాగే డిసెంబర్ 9 తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఎన్నికల సంస్కరణలపై చర్చ మొదలవుతుంది' అని కిరణ్ రిజిజు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. కాగా, అఖిలపక్ష సమావేశానంతరం మీడియాతో కాంగ్రెస్ విప్ కె.సురేష్ మాట్లాడుతూ, ఎస్ఆర్ఐ అంశంపై చర్చించాలని విపక్షాలు కోరాయని, ఎస్ఐఆర్‌ను కూడా జతచేసి ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు సమావేశం నిర్ణయించిందని తెలిపారు. సభలో 10 గంటల చొప్పున రెండు డిబేట్లకు సమయం కేటాయించారని, అవసరమైతే సమయం మరింత పొడిగించే అవకాశం ఉంటుందని చెప్పారు.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

(మొదటి పేజీ తరువాయి)

సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది. సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. మరో ఎంపిప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు. అటు, డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికామ్ కూడా దీనిపై స్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల సైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా కీలక ప్రకటన చేశారు. స్మార్ట్‌ఫోన్ యూజర్లు తమ మొబైల్ నుంచి సంచార్ సాథీ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పారు. ఆ యాప్ తప్పనిసరి కాదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇండియాలో స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే కంపెనీలకు ఇటీవల కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ కీలక ఆదేశాలు ఇచ్చింది. కచ్చితంగా స్మార్ట్‌ఫోన్లలో ప్రభుత్వ సంబంధిత సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేసి ఉంచాలని పేర్కొన్నది. ఆ ఆదేశాలను విపక్షాలు తప్పుపడుతున్నాయి. సంచార్ సాథీ యాప్ వల్ల గోపత్యకు భంగం కలిగే అవకాశాలు ఉన్నట్లు విమర్శలు చెబుతున్నారు. భారత్‌లో విక్రయించే అన్ని మొబైళ్లలో ప్రభుత్వం రూపొందించిన సైబర్ సెక్యూరిటీ యాప్ సంచార్ సాథీని డిఫాల్ట్‌గా అందించాలని కేంద్రం మొబైల్ తయారీ సంస్థలను ఆదేశించింది. దీనిపై సోమవారం రాత్రి పీఐబీ ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. ఈ ఆదేశాల అమలుకు 90 రోజుల గడువు ఇచ్చిన కేంద్రం.. దానికి సంబంధించి 120 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రెస్‌నోట్‌లో స్పష్టం చేసింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కేంద్రం వెనక్కి తగ్గింది. ఇది తప్పనిసరి కాదని వెల్లడించింది. ఆ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పింది. అయితే దేశాన్ని నియంతృత్వం వైపు తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ దుయ్యబట్టారు. ఫోన్లపై నిఘానో, సంచార్ సాథీ యాప్ విషయమో కాదు.. అన్ని అంశాల్లో వారి వైఖరి అలాగే ఉందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది పెగాసస్ ప్లస్‌ప్లస్. బిగ్ బ్రదర్ మన ఫోన్‌ను, మొత్తం మన ప్రైవేటు జీవితాన్ని స్వాధీనం చేసుకుంటాడని కాంగ్రెస్ నేత కార్తి చిదంబరం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే విపక్షాలు పార్లమెంట్ సమావేశాలకు అంతరాయం సృష్టించొద్దని, అన్ని అంశాలపైనా చర్చించేందుకు సిద్ధమని కేంద్ర

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆ విమర్శలను తోసిపుచ్చారు. కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పందించారు. ఆ యాప్‌ను వాడాలనుకోకపోతే.. మొబైల్ ఫోన్ వినియోగదారులు దానిని తొలగించే ఆప్షన్ ఉందని వెల్లడించారు. మీరు దానిని కొనసాగించాలని అనుకుంటే.. మీ ఫోన్‌లో ఉంచుకోవచ్చు. డిలీట్ చేయాలనుకుంటే చేసేయొచ్చు. మీరు ఫోన్ కొనుగోలు చేసినప్పుడు ఎన్నో యాప్‌లు ముందుగానే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి. అవి వద్దనుకుంటే తొలగించుకుంటాం కదా. ఇది యూజర్ల రక్షణకు సంబంధించిన అంశం. ఇందులో తప్పనిసరి ఏమీ లేదు. మీరు రిజిస్టర్ కాకపోతే.. అది అచేతనంగా ఉండిపోతుంది. డిలీట్ కూడా చేసుకోవచ్చు. అయితే మోసం నుంచి తమను తాము రక్షించుకోవడానికి ఒక యాప్ ఉందని ప్రతిఒక్కరికీ తెలియదు. కాబట్టి ఆ సమాచారాన్ని వెల్లడి చేయడం ప్రభుత్వ బాధ్యత' అని మంత్రి వెల్లడించారు. ఫోన్ తయారీదారులకు ఆదేశాలు జారీ చేయడం వెనకగల కారణం ఇదేనన్న ఉద్దేశంలో సమాధానం ఇచ్చారు.

# సరికొత్త ఆవిష్కరణలకు పట్టం కడదాం

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కర్తలను బయటకు తీసుకురావచ్చని తెలిపారు. గౌరవ ప్రధాన మంత్రినరేంద్ర మోదీ సంకల్పం మేడిన్ ఇండియా.. మేకిన్ ఇండియాలో మనవంతు భాగస్వామ్యం అయ్యేందుకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. అందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో రాష్ట్ర శాస్త్ర సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలపై ఆరా తీశారు. రాజమండ్రిలోని స్వామి జ్ఞానంద ప్రాంతీయ సైన్స్ సెంటర్ కార్యకలాపాలపై సమీక్షించారు. నూతన ఆవిష్కర్తల అన్వేషణ, ప్రోత్సాహం తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు నూతన ఆవిష్కరణలే ప్రాథమిక చోదక శక్తి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త ఆలోచనలను గుర్తించడం, ప్రోత్సాహం అందించడం, వాటిని సాకారం చేసుకుని మార్కెట్ కి చేరేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం కీలకం. స్టార్టప్ లతో ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ముఖ్యంగా రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి, గ్రామ స్థాయిలో నూతన ఆవిష్కరణలను గుర్తించాలి. విశ్వ విద్యాలయం స్థాయి నుంచి పాఠశాల స్థాయి వరకు ఎంతో మంది సరికొత్త ఆవిష్కరణలతో తమ సామర్థ్యాన్ని చాటుకున్నారు. అలాంటి వారిని గుర్తించి బయటకు తీసుకురావాలి. సరికొత్త ఆలోచనలను గుర్తించి ప్రోత్సాహం అందించాలి. వారిని పారిశ్రామికవేత్తలతో, ఐటీ స్టార్టప్ లు, ఎన్.ఆర్.ఐ.లు, విశ్వవిద్యాలయం స్థాయి పరిశోధకులతో అనుసంధానం చేయాలి. వారి ఆవిష్కరణలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు రక్షణ కల్పించడం ముఖ్యం. అందుకోసం గుర్తింపు పొందిన ఆవిష్కరణలపై అధ్యయనం ప్రక్రియ పూర్తయిన వెంటనే భద్రత కల్పిస్తూ పేటెంట్ రైట్స్ ఇప్పించాలి. ఇప్పటి వరకు ఈ తరహా ఆవిష్కరణలు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందినా ఓ వేదికపై బహుమతులు అందించడం వద్దే ఆగిపోతున్నాయి.

**నూతన ఆవిష్కరణలకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్రాధాన్యం**

సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారిని గుర్తించి వారిని విపణికి పరిచయం చేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి. అవసరం అయితే ఎంఎస్ఎంఈ పార్కుల్లో వీరికి ప్రాధాన్యత ఇచ్చే అంశంపై గౌరవ ముఖ్యమంత్రిఏ%అఎఎఅ% గారితో చర్చిస్తాం. మన అవసరాలకు తగిన విధంగా మనమే వస్తువులు తయారు చేసుకోవాలి. గౌరవ ప్రధాన మంత్రినరేంద్ర మోదీ మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా నినాదం వెనుక ఉన్న లక్ష్యం అదే. దిగుమతుల మీద ఆధారపడడం తగ్గించుకోగలిగితే అది మన ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తి అవుతుంది. 2047 నాటికి దేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు దోహద పడుతుంది.

**మన అవసరాలు మనమే తీర్చుకునే ఆలోచనలకు ప్రోత్సాహం**

ఒక గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎలాంటి సాంకేతికత అవసరమో ఆ దిశగా ఆలోచనలు చేసే వారిని ప్రోత్సహిద్దాం. కనీస సౌకర్యాలు లేని కుటుంబంలో పుట్టిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారు మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అయ్యారు. ఆయన స్ఫూర్తితో సరికొత్త ఆవిష్కరణలు చేసే యువతకు రాష్ట్రంలో కొదవ లేదు. రాజమండ్రి ప్రాంతీయ సైన్స్ సెంటర్ కి వెళ్లిన సందర్భంలో అక్కడ విద్యార్థులు తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని తగ్గించాలన్న ఆలోచనతో రూపొందించిన కొన్ని ఆవిష్కరణలు నన్ను ఆకర్షించాయి. అలాంటి వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో అద్భుతాలు సృష్టిస్తారు. అది భౌతిక శాస్త్రం కావచ్చు, రసాయన శాస్త్రం కావచ్చు, మరేదైనా కావచ్చు మన అవసరాలకు తగిన విధంగా ఆవిష్కరణలు ఉండేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. ఆవిష్కరణలకు విద్యార్హత కొలమానం కాదు. వయోబేధాలు, ప్రాంతీయ బేధాలతో సంబంధం లేదు.

ఉదాహరణకు నల్లమల అటవీ ప్రాంతానికి చెందిన శివ అనే ఓ చెంచు యువకుడు తమ ప్రాంతంలో యురేనియం తవ్వకాల కోసం జరుగుతున్న అన్వేషణను నా దృష్టికి తీసుకు వచ్చాడు. తమ ఉనికికి పొంచి ఉన్న ప్రమాదాన్ని వివరించాడు. యురేనియం బారి నుంచి తమ గ్రామాన్ని ఎలా కాపాడాలో తెలిపి సహాయం కోరాడు. ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి మనం దాన్ని ఆపగలిగాం. తీర ప్రాంతాల్లో నివశించే మత్స్యకార యువతలో వలలు, వేట సామాగ్రి తయారీలో అద్భుతమైన నైపుణ్యం ఉంటుంది. ఆ నైపుణ్యానికి సాంకేతికత జోడిస్తే వేటను సులభతరం చేసే అద్భుత ఆవిష్కరణ బయటకు వస్తుంది. అందుకు మనమంతా చేయాల్సిన ముఖ్యమైన పని సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు గుర్తించడమే. అధ్యయనం తర్వాత ఆ ఆవిష్కరణలు విపణికి చేరేందుకు సహకారం అందించాలి. పారిశ్రామికవేత్తలు, ఎన్.ఆర్.ఐ.లు, ఆలోచనలకు మరింత పదును పెట్టేందుకు విశ్వవిద్యాలయం స్థాయి ప్రొఫెసర్లతో కలిపి ఒక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి. నూతన సంవత్సరం.. నూతన ఆవిష్కరణలతో మన రాష్ట్ర యువత మేధస్సుని వెలుగులోకి తీసుకురావాలి" అన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికాంతిలాల్ దండే గారు, మెంబర్ సెక్రటరీశరవణన్ గారు, ఆప్ కాస్ట్ సీఈఓ, మెంబర్ సెక్రటరీ డాక్టర్ కె. శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరు మార్పు

## సేవాతీర్థ్ గా మారుస్తూ కేంద్రం ఉత్తర్వులు రాజ్‌భవన్‌ల పేర్లు లోక్‌భవన్‌లుగా మార్పు




న్యూఢిల్లీ,అమరావతి,**డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణలోని రాజ్ భవన్ పేరు మారింది. రాజ్ భవన్ ను లోక్ భవన్ గా పేరు మార్చారు. అన్ని రాష్ట్రాల్లో రాజ్ భవన్‌లను లోక్ భవన్ లుగా మార్చాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడంతో పేరును మార్చారు. ప్రధాన మంత్రి కార్యాలయం భవనం పేరును కేంద్రం ప్రభుత్వం మార్చింది. దశాబ్దాలుగా సౌత్ బ్లాక్ లో కొనసాగుతున్న ప్రధాన మంత్రి కార్యాలయాన్ని ఆధునీకరించి దాని పేరును సేవా తీర్థ్ గా మారుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే గవర్నర్ల అధికారిక నివాసం రాజ్ భవన్ ను లోక్ భవన్ గా మార్చాలని కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే.. ఈ మేరకు పశ్చిమబెంగాల్,తమిళనాడు, గుజరాత్, అస్సాం, కేరళ, త్రిపుర, ఒడిశా రాజ్ భవన్ లను లోక్ భవన్ లుగా మార్చారు. ఇపుడు తెలంగాణ రాజ్ భవన్ పేరు మారింది.

# జైలులో ఇమ్రాన్ ఖాన్ క్షేమం

## ప్రభుత్వ అనుమతితో జైలును సందర్శించిన సోదరి

లాహోర్,అమరావతి,**డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** : పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ మృతిచెందారంటూ వచ్చిన వదంతులకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన జైల్లో సురక్షితంగానే ఉన్నారని సోదరి ఉజ్మా ఖానుమ్ తెలిపారు. అయితే, మానసికంగా వేధిస్తున్నట్లు ఆరోపించారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించా లంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. దీంతో ఉజ్మాతో పాటు ఓ లాయర్ ఆయన్ని కలిసేందుకు జైలు అధికారులు మంగళవారం అనుమతించారు. కొన్నిరోజులుగా ఇమ్రాన్ మరణించారంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వదంతులు వ్యాపించిన విషయం తెలిసిందే. వీటన్నింటినీ అక్కడి ప్రభుత్వం ఖండించింది. అయినప్పటికీ.. ఆయన్ని చూపించాలని, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు వెల్లడించాలని మద్దతుదారులు డిమాండ్ చేశారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని కుటుంబ సభ్యులు కోరారు. అందుకు జైలు అధికారులు మంగళవారం వరకూ నిరాకరిస్తూ వచ్చారు. దీంతో ఇమ్రాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఇమ్రాన్‌ను కలిసేందుకు అధికారులు అనుమతించారు.

# జనరల్ కోచ్‌లలోనూ దిండ్లు..బెడ్ షీట్లు

## చైన్నై రైల్వే డివిజన్‌లో జనవరి నుంచి అమలు

చెన్నై,అమరావతి,**డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)** : రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. రైల్వే ప్రయాణికుల కోసం కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చింది రైల్వే శాఖ. ఇప్పటివరకు ఏసీ కోచ్ లలో మాత్రమే అందుబాటులో ఉన్న బెడ్ షీట్లు, పిల్లోస్ సౌకర్యం.. ఇప్పుడు నాన్ ఏసీ స్లీపర్ కోచ్ లలో కూడా అందుబాటులోకి రానుంది. తొలిసారి దక్షిణ రైల్వే పరిధిలోని చైన్నై రైల్వే డివిజన్ బెడ్ షీట్లు, పిల్లోస్ ను అందిస్తోంది. ఈ సౌకర్యాన్ని ఆన్ డిమాండ్ ఆన్ పేమెంట్ మోడ్ లలో పొందవచ్చు. ప్రయాణికులకు మెరుగైన సేవలందిచే క్రమంలో దక్షిణ రైల్వే చెన్నై డివిజన్ నాన్ ఏసీ కోచ్ లలో స్లీపర్ క్లాస్ ప్రయాణికులకు జనవరి 1 నుంచి దిండ్లు, బెడ్ షీట్లు అందించనున్నట్లు ప్రకటించింది. ఎంపిక చేసిన పది రైళ్లలో మూడేళ్ల పాటు ఈ కొత్త సౌకర్యాలను అమలు చేస్తారు. గతంలో ఎసి కోచ్ లలో మాత్రమే ఈ సౌకర్యం ఉండేది. వర్షాకాలం, శీతాకాలంలో రిలాక్స్ , పరిశుభ్రమైన ప్రయాణాన్ని ప్రయాణికులకు అందించడమే లక్ష్యంగా రైల్వే శాఖ పనిచేస్తోంది. దీంతో ప్రయాణీకులకు సుదూర ప్రయాణం మరింత సౌకర్యవంతంగా ఉండనుంది. దుప్పట్లు, దిండ్ల నిర్వహణ పంపిణీని ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగిస్తారు. సేకరణ, యాంత్రిక వాషింగ్, ప్యాకింగ్, లోడింగ్, పంపిణీ ,నిల్వ - సేవా వ్యవధి అంతటా పరిశుభ్రత,సరఫరా చేయాల్సి ఉంటుంది. సుమారు రూ. 28.27 లక్షల వార్షిక లైసెన్స్ ఫీజులో ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగిస్తారు. దిండుతో కూడిన కవర్ ను రూ.30 కి, బెడ్ షీట్ కు రూ.20కి రెంట్ చెల్లించి తీసుకోవచ్చు. రెండూ కావాలంటే రూ. 50 లకు చెల్లించాల్సి ఉంటుంది. జనవరి 1 నుంచి మొత్తం పది రైళ్లలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా అన్ని జోన్లలో ఈ సౌకర్యాన్ని అమలు చేసే అవకాశం ఉంది.

# గర్భవతులను గుర్తించడంలో నిర్లక్ష్యం ఉండకూడదు

## ప్రసూతి మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి గర్భిణుల ముందస్తు గుర్తింపు కీలకం -జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**చిప్పగిరి, డిసెంబర్ 02( రిపబ్లిక్ న్యూస్ )**
ప్రసూతి మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి గర్భిణుల ముందస్తు గుర్తింపు కీలకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు
మంగళవారం చిప్పగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి వార్డు లను, మందుల గడువు తేదీని పరిశీలించారు,
ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఓపీ రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఎటువంటి కేసుల మీద ఇక్కడ ఎక్కువగా ప్రజలు వస్తుంటారనే విషయాన్ని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజలు నమ్మకంగా వచ్చే ప్రదేశాలని రోగుల పట్ల సిబ్బంది మరింత శ్రద్ధ చూపి వైద్య సేవలు అందించాలన్నారు.. వైద్య సిబ్బంది అందరూ సమయానికి విధుల్లో ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదన్నారు..ప్రెగ్నెంట్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఇక్కడ ఎన్ని డెలివరీలు అయ్యాయి అని అడిగి



తెలుసుకున్నారు హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతాయనే విషయాన్ని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకున్నారు, ఆరోగ్య కేంద్రంలోని ప్రతి విభాగాన్ని కలెక్టర్ సందర్శిస్తూ రోగులకు అందిస్తున్న సేవలపై సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు,ఫార్మసీ ను పరిశీలిస్తూ త్వరలో గడువు ముగియనున్న మందులు ఏవి ఉన్నాయని కలెక్టర్ వెరిఫై చేశారు,మందుల కొరత చోటు చేసుకోకుండా ముందుగానే స్టాక్‌ను అంచనా వేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.. ప్రసూతి వార్డులో డెలివరీ అయిన అఖిల అనే బాలింతతో కలెక్టర్ మాట్లాడుతూ డెలివరీ ఎప్పుడు అయ్యారు? వైద్యులు సర్వీస్ బాగా ఇచ్చారా? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు,
అనంతరం కలెక్టర్ ఆశా వర్కర్లతో మాట్లాడుతూ గర్భవతులను 3 నెలల తర్వాత రిజిస్టర్ లో నమోదు చేయకుండా, ముందుగానే గుర్తించి వెంటనే నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా వారి ఆరోగ్య పరిస్థితిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. అధిక ప్రమాద గర్భిణులను ప్రత్యేకంగా గుర్తించి వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు, కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, మెడికల్ ఆఫీసర్ అఫ్రోజ్ జహాన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**చిప్పగిరి, డిసెంబర్ 02 (రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లాలో 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలని అదే విధంగా 10 వ తరగతి పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు,మంగళవారం చిప్పగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలిస్తూ 10 వ తరగతి లో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులు ఎంత మంది ఉన్నారనే విషయాన్ని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆరా తీశారు? 10 వ తరగతి లో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి వారిని ఒప్పించి మరల డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలకు పిలిపించి 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆదేశించారు,ఒకవేళ వారి తల్లితండ్రులు ఏమైనా పనుల మీద ఇతర ఊర్లకు వెళ్తే వారి పిల్లలను సీజనల్ వసతి గృహాల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు,ఎట్టి పరిస్థితుల్లోనూ 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలన్నారు,
10 వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకోవాలని టీవీ లు చూడటానికి, ఫోన్ లు వాడటానికి ఎక్కువ సమయం కేటాయించకుండా, ఈ దశలో చదువుకు ఎక్కువ సమయం కేటాయించి బాగా శ్రద్ధగా కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడి అమ్మ, నాన్న లను బాగా చూసుకోవాలని తెలిపారు,ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు బాగానే అర్థం అవుతున్నాయా? సబ్జెక్ట్ పరంగా ఏమైనా సందేహాలు ఉంటే ఓపికతో వివరిస్తున్నారా ?? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి



తెలుసుకున్నారు,బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయనే దానిమీద ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తున్నారా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు... బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే సమస్యల గురించి కలెక్టర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు, 10 వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు గాను జిల్లాలో డిసెంబర్ 6 నుంచి 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభమవుతుందన్నారు.. ప్రతి సబ్జెక్ట్ టీచర్ ఉదయం సమయంలో వారు సాయంత్రం నిర్వహించే పరీక్షకి సంబంధించిన ప్రశ్నల గురించి విద్యార్థులతో రివిజన్ చేయించి సాయంత్రం పరీక్ష నిర్వహించాలన్నారు.. సంబంధిత వివరాలు జిల్లా కేంద్రం పోర్టల్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు.. ప్రాథమిక స్థాయి నుంచే ఎఫ్.ఎల్.ఎన్ పై పాఠశాలలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు... మధ్యాహ్న భోజన వంట నాణ్యతను కలెక్టర్ పరిశీలిస్తూ వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని, భోజన రుచిని మరింత మెరుగుపరచాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు, చిప్పగిరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువును మానేసిన తేజకుమార్, రోహిణి విద్యార్థులతో కలెక్టర్ ఫోన్ కాల్ ద్వారా నేరుగా మాట్లాడారు...పాఠశాలకు రావడానికి ఏమి సమస్య ఉంది, చదువుకుంటూనే జీవితం మారుతుందని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశాలు ఉంటాయని తిరిగి పాఠశాలకు రావాలని కోరారు,కాంపౌండ్ వాల్, త్రాగు నీరు, టాయిలెట్ సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా? సంబంధిత సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు,పాఠశాలకు నీటి సమస్య లేకుండా వారం రోజుల్లో అదనంగా ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు,
కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ / మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ రంగనాథ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ , ఎంఈఓ సావిత్రి, చిప్పగిరి ఇంచార్జి తహసిల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపిడిఓ అల్లబకాష్, హెడ్ మాస్టర్ లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ప్రధాన ముఖద్వారం దగ్గర కాలువ పై ఉన్న ఇనుపరాడ్లను తొలగించాలి

## -సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 2,(రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయం ముఖద్వారం దగ్గర ఉన్న కాలువ పై ప్రమాదకరంగా ఉన్న ఇనుపరాడ్లను తొలగించాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న కోరారు.మంగళవారం నాడు ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సత్యన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయానికి ముఖద్వారం దగ్గర కాలువపై ప్రమాదకరంగా ఇనుపరాడ్లు ఉన్నాయని, తక్షణమే వాటిని తొలిగించాలని అధికారులను కోరారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోకి ఎక్కువగా సాయిబాబా గుడి భక్తులు, ఎంపిడిఓ కార్యాలయం,సబ్ -ట్రెజరీ,వ్యవసాయ,అంగన్వాడీ,పోలీసు స్టేషన్ మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉండడంతో నిరంతరం రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలా ప్రమాదకరంగా మారినా ఇనుపరాడ్ల వలన ముఖ్యంగా పాదచారులు,వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు.కావున ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ఇనుపరాడ్లను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు,బాబు,రాజు,ఈరన్న,వి.బాబు తదితరులు పాల్గొన్నారు.

# మొండి బకాయిదారులపై ఉదాసీనత వద్దని కమిషనర్ పి. విశ్వనాథ్ హెచ్చరిక



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 2)**
నగరాభివృద్ధికి పన్నులే ప్రధాన ఆదారమని, వాటి వసూళ్లలో ఏ విధమైన నిర్లక్ష్యానికీ చోటులేదని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో రెవెన్యూ విభాగ సిబ్బందితో పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆస్తిపన్నుల రూపంలో రూ.93 కోట్లు, తాగునీటి కొళాయి ఛార్జీలుగా రూ.14.78 కోట్లు బకాయిలు



పెండింగ్‌లో ఉన్నాయని, అందులో చాలావరకు మొండి బకాయిలేనని కమిషనర్ పేర్కొన్నారు. మొండి బకాయిదారులపై వెంటనే నోటీసులు జారీ చేయాలని, ఇప్పటికే నోటీసులు ఇస్తే సంబంధిత దుకాణాలను సీజ్ చేయాలని అధికారులు ఆదేశించారు.నగరం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే పన్నులు అత్యంత కీలకమని, ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.సమీక్ష సమావేశంలో ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం గ్రామసభలు

**చిప్పగిరి ,నవంబర్, 2, (రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి మండలంలోని తొమ్మిది ఆర్ఎస్కే లలో ఆర్ఎస్కే ఇన్చార్జిల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం గ్రామసభలు రేపు నిర్వహించబడుతుందని వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ మంగళవారం తెలిపారు, ఈ గ్రామ సభ యందు ఆర్ఎస్కే పరిధిలోని గల రైతుల వివరాలు ఆర్ఎస్కే పరిధిలో ఎన్ని రకాల పంటలు పశువులు, యంత్ర పరికరాలు, ఉన్నాయి రైతులకు ఏమీ అవసరం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ ,పశుసంవర్ధన శాఖ ,తరపున యంత్ర పరికరాలు పనిముట్లు గోడౌన్లు అవసరమైన రైతులు అవసరం మేరకు తెలిపి నమోదు



చేయించుకోవాల్సిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామంలో రైతులు అందరూ భాగస్వాములు కావాలని ప్రతిపాదనలు యాక్షన్ ప్లాన్ పై అధికారులకు పంపడం జరుగుతుందని ఆర్ఎస్కే సిబ్బందితో సమావేశం నిర్వహించారు అందరూ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ట్రావెల్స్ బస్సు

## - డ్రైవర్లకు 15 రోజుల జైలు శిక్ష

### 120 మంది ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలో పడేసిన డ్రైవర్లపై కఠిన చర్య

### - ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలపై ప్రత్యేక తనిఖీలు






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 2)**రోడ్డుప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా పోలీసులు సోమవారం రాత్రి ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.బళ్లారి నుండి హైదరాబాద్‌కు 120 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఐవీఆర్ ట్రావెల్స్, గీతా ట్రావెల్స్ ప్రైవేట్ బస్సులను ఆదోని పీసీఆర్ సర్కిల్ సమీపంలో ఆదోని రెండో పట్టణ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆపి పరీక్షించారు.తనిఖీల్లో రెండు బస్సుల డ్రైవర్లు, ఒక ద్విచక్ర వాహనదారుడు మద్యం సేవించి వాహనం నడిపినట్లు నిర్ధారణ అయింది.ఈ నేపథ్యంలో, న్యాయస్థానం కఠినంగా వ్యవహరిస్తూట్రావెల్స్ బస్సుల ఇద్దరు డ్రైవర్లకు 15 రోజుల జైలు శిక్ష,ద్విచక్ర వాహనదారునికి 3 రోజుల జైలు శిక్షవిధించినట్లు ఆదోని జెఎఫ్‌సీఎం కోర్టు వెల్లడించింది.జిల్లా ప్రజల ప్రాణసంకటానికి కారణమయ్యే డ్రంక్ అండ్ డ్రైవ్‌కు రాజీపడకుండా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని కర్నూలు పోలీసులు వెల్లడించారు.

# ఆదోని జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదు

## కరువు వలసల నివారణ ఏకైక మార్గం ఆదోని జిల్లా తో

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 2,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు లోనే ఆదోని జిల్లా సాధన జేఏసీ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ భారీ ర్యాలీ అనంతరం సోమప్ప సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ కమలే గణేష్ ఉదయ్ శేఖర్ ఖాజా కృష్ణ అఫ్రీది రఘు బతకన్నా మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో వెనుకబడినటువంటి పశ్చిమ ప్రాంతమైన ఆదోని ఎమ్మిగనూరు మంత్రాలయం పత్తికొండ ఆలూరు తో కూడినటువంటి నియోజకవర్గలను జిల్లా గా ప్రకటించేంతవరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తూనే ఉంటామని వారు అన్నారు ముఖ్యంగా జిల్లా గా ఏర్పడితే విద్య వైద్యం అలాగే వ్యవసాయం ఇంకా మెరుగుపడతాయని అలాగే మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు జిల్లాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్ విడుదల చేస్తుందని






వారు తెలిపారు ఆదోని కొత్త జిల్లాతో టెక్నికల్ కోర్స్ అయినటువంటి ఐఐటి విద్య అందుబాటులోకి వచ్చి కొత్త యూనివర్సిటీ కూడ మంజూరు అవుతాయని వారు ఉద్ఘటించారు కావున రాజకీయ నాయకులు పార్టీలు జిల్లా ఏర్పాటుకై నడుం బిగించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి యువజన ప్రజా మహిళా సంఘాల నాయకులు ఈరమ్మ రాజు మహేంద్ర బలరాం రాజీవ్ నాగరాజు చార్లెస్ రామతీర్థం అమ్రేష్ అనీఫ్ ఏసోబు ఏనుగు బాల సత్యనారాయణ రెడ్డి పిరు భాషతదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్య కూటమి ప్రభుత్వంలో పరిష్కారం

## ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వరెడ్డి

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 2,(రిపబ్లిక్ న్యూస్)**
మండలం పెసలదిన్నె గ్రామాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా కొత్తగా మంజూరైన వితంతు పింఛను లబ్ధిదారులకు అందజేశారు. రైతన్న కోసం %-% రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొని రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.గ్రామంలో నిర్మించిన కొత్త సీసీ రోడ్డును ప్రారంభించి, మిని గోకుళం షెడ్ నిర్మాణానికి శుభారంభ పూజలు నిర్వహించారు.అలాగే గ్రామంలోని రోడ్లు, చెరువులు, పొలం రాస్తా, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా వంటి ప్రజాప్రయోజన సమస్యలను






ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామ ప్రజలకు తల్లికి వందనం, మెగా డీస్సీ, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రైతు భరోసా మరియు ఇతర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల ఉద్యోగాలు ఇవ్వాలి

## - బుట్టా రేణుక డిమాండ్







**ఎమ్మిగనూరు, డిసెంబర్, 2,(రిపబ్లిక్ న్యూస్)**
ఏఐటీయూసీఐ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుద్ధ కార్మికుల 16వ రోజు నిరాహార దీక్షలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక గారు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
విధులు నిర్వహిస్తూనే మరణించిన 13 మంది పారిశుద్ధ కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, మానవ దృక్పథంతో కారుణ్య నియమం కింద ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.
కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవ చేసిన పారిశుద్ధ కార్మికుల సేవలు అపూర్వమని, విపత్తులు వచ్చిన ప్రతిసారి ముందుండి పనిచేసిన ఈ కార్మికుల కుటుంబాలను నిర్లక్ష్యం చేయడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని ఆమె పేర్కొన్నారు. ఇతర మున్సిపాలిటీల్లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు మదనపల్లె హిందూపురం పుట్టపర్తి గుత్తి సాలూరు డోన్ మున్సిపాలిటీలలో ఇవ్వగా, స్థానిక మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఒక్క కుటుంబానికీ ఉద్యోగం ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కలెక్టర్‌తో మాట్లాడి చర్యలు తీసుకుంటానని శ్రీమతి బుట్టా రేణుక గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న, సిపిఐ (ఎంఎల్%-%న్యూడెమోక్రసీ) జిల్లా నాయకులు రాజు, ఏఐటీయూసీ నాయకులు తిమ్మ గురుడు, విజయేంద్ర, కార్మిక నాయకులు ఎల్లప్ప, శివకృష్ణ, ప్రతాప్, హరి ప్రసాద్, సల్మాన్, మునీంద్ర, ఇస్మాయిల్, లక్ష్మన్న, అరిఫ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉలిందకొండ పోలీసు స్టేషన్‌కి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ వార్షిక తనిఖీ

**కేసుల దర్యాప్తు పురోగతి, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, డ్రంకెన్ డ్రైవ్‌పై కట్టుదిట్టమైన చర్యలకు ఆదేశాలు**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 2)** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం ఉలిందకొండ పోలీసు స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదైన పాత, కొత్త, పెండింగ్ కేసుల రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, కేసు ఫైళ్లు తదితర అంశాలను వివరంగా ఆరాతీశారు. ఎస్పీ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టితో తనిఖీలు నిర్వహించి, కేసులు నమోదు చేసి శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాపర్టీ కేసులను వేగంగా ఛేధించి రికవరీలు చేయాలని, విజిబుల్ పోలీసింగ్‌ను మరింతగా బలోపేతం చేయాలని సూచించారు. స్టేషన్‌ను ఆశ్రయించే బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని, పోలీసు స్టేషన్ పరిశుభ్రతపై అధికారులు శ్రద్ధ పెట్టాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు, మహిళల చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు, డీసీఆర్బీ సీఐ గుణశేఖర్ బాబు, ఉలిందకొండ ఎస్సై ధనుంజయ పాల్గొన్నారు.

# రహదారి విస్తరణల్లో బాధితులకు పూర్తి న్యాయం -కమిషనర్ విశ్వనాథ్

**పత్రాలు సమర్పించేవారికి త్వరితగతిన పరిహారం ఆర్డీపి-2, ఎన్‌హెచ్%-%340సి విస్తరణపై సమీక్ష**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 2)**
నగరంలో జరుగుతున్న రహదారి విస్తరణల్లో భూములు, భవనాలు కోల్పోయే బాధితులందరికీ పూర్తి స్థాయి న్యాయం చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ భరోసా ఇచ్చారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు ఆర్డీపి%-%2 రహదారి, చెక్‌పోస్ట్ నుండి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు ఎన్‌హెచ్%-%340సి రహదారి విస్తరణ పురోగతిపై మంగళవారం కమిషనర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ, రహదారి విస్తరణ పనులను వేగవంతం చేసేందుకు సంబంధించిన అన్ని విధి విధానాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారానికి రహదారుల విస్తరణ అత్యవసరమని ప్రజలకు వివరించి, ప్రభావిత ఆస్తుల యాజమాన్య పత్రాలను సకాలంలో సేకరించాలన్నారు. ఆర్డీపి%-%2 పరిధిలో కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు 82 ఆస్తులు ప్రభావితమవుతున్నాయని, అందరి యజమానులతో వ్యక్తిగతంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ఎన్‌హెచ్%-%340సి రహదారి విస్తరణలో 201 ప్రభావిత ఆస్తుల యజమానులతో ఇరువైపులా సవివరంగా చర్చించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఎవరికైనా ఇబ్బందులు ఎదురైనట్లయితే వాటిని వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నగరాభివృద్ధికి ప్రజల స్వచ్ఛంద సహకారం కీలకమని, ప్రజలు సహకరిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని కమిషనర్ అన్నారు. సమీక్షలో ఇంచార్జి సిటి ప్లానర్ బి. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక -జనవరి-నవంబర్ మధ్య 925 సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు నమోదు**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 2)**
డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ ఉపయోగించడం అత్యంత ప్రమాదకరమని, ఒక క్షణం నిర్లక్ష్యం జీవితం చీకటిలోకి నెట్టివేస్తుందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం హెచ్చరించారు. సెల్‌ఫోన్ వాడకం వల్ల డ్రైవర్ కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ ఏడాది జనవరి 2025 నుండి నవంబర్ 30 వరకు మొత్తం 925 సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలిడ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదువాహనాలను అతి వేగంగా నడపకూడదుఅని సూచించారు. రహదారి నిబంధనలు పాటించకపోతే అమాయక ప్రజలు ప్రమాదాలకు బలికావాల్సి వస్తుందని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైతే డ్రైవింగ్ లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. "ప్రతి రైడర్ బాధ్యతగా ఉండాలి. ఫోన్ మాట్లాడేముందు ఒకసారి ఆలోచించాలి. అత్యవసరమైతే వాహనం పక్కకు ఆపి మాట్లాడాలి. గమ్యానికి సురక్షితంగా చేరడం ముఖ్యం" అని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# గ్రామాల్లో పారిశుధ్యం లోపించకూడదు

## కలెక్టర్ డా. ఏ. సిరి

**వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**రైతులకు బహుళ పంటల సాగుపై అవగాహన కల్పించాలని ఆదేశాలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 2)**

జిల్లాలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మద్దికెర తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో, రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయ, వైద్య-ఆరోగ్య, విద్య, ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.
కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో చేయాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ, త్రాగునీరు, వీధిదీపాలు, స్వర్ణ పంచాయతీ పోర్టల్ అప్డేషన్, సచివాలయ సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. పంచాయతీ ఐవీఆర్ఎస్ కాల్స్‌కు ప్రజల నుండి సానుకూల అభిప్రాయం వచ్చేలా పని చేయాలని ఆదేశించారు. వైద్య శాఖపై మాట్లాడుతూ గత నెలలో 9 ప్రసవాలు నమోదైన విషయాన్ని వివరించారు. హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, లెప్రసీ, టీబీ కేసులపై పూర్తి సమాచారం తీసుకున్నారు. హైరిస్క్ గర్భిణీలకు సమయానుకూలంగా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులకు సూచించారు.
వ్యవసాయ శాఖకు సంబంధించి రైతులు రెండు మూడు రకాల పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌ను విస్తరించడంతో పాటు, సేంద్రీయ వ్యవసాయంపై రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఉద్యాన పంటలను విస్తృతంగా సాగుచేయడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి త్రాగునీటి సమస్యలను నివారించేందుకు ముందస్తు ప్రణాళికతో అన్ని చర్యలు తీసుకోవాలని, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను శాతం 100 నింపాలని సూచించారు. యాస్పిరేషనల్ బ్లాక్‌గా ఎంపికైన మద్దికెర మండలంలో అభివృద్ధి సూచికలు వంద శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. విద్యారంగంలో డ్రాపౌట్స్ తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వలస వెళ్లిన విద్యార్థులను తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి రప్పించి సీజనల్ హాస్టళ్లలో చేర్పించాలని సూచించారు. ఆ విద్యార్థులు ఏ పరిస్థితుల్లోనూ తరగతి పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఐసిడిఎస్ విభాగంపై మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు నిర్దేశిత విధంగా పోషకాహారం అందించాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో భరత్ నాయక్, తహసీల్దార్, ఎంపీడీఓ, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.





# వృద్ధురాలి గొలుసు లాక్కెళ్లిన దొంగను 24 గంటల్లోనే అరెస్టు చేసిన త్రి టౌన్ సిఐ శేషయ్య

**త్రి టౌన్ పోలీసుల వేగవంతమైన దర్యాప్తుతో బంగారు గొలుసు సహా పలు వస్తువులు స్వాధీనం**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 2)**
జయరాం నగర్‌లో డిసెంబర్ 1, 2025న ఉదయం 11 గంటల సమయంలో జరిగిన గొలుసు లాకింగ్ కేసును కర్నూలు పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. ధనలక్ష్మి నగర్‌కు చెందిన దేవమ్మ (67) అనే వృద్ధురాలు రేషన్ షాపు నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా బుర్కా ధరించిన గుర్తు తెలియని మహిళ ఆమె మెడలోని బంగారు గొలుసును దోచుకొని పారిపోయింది. దాడిలో వృద్ధురాలు కిందపడడంతో పాటు ఆమె గొంతుపై నిందితురాలు కాలు పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొంది.
ఫిర్యాదు మేరకు కర్నూలు మూడో పట్టణ సీఐ శేషయ్య కేసు నమోదు చేశారు. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలతో, డీఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి.
దర్యాప్తు నేపథ్యంలో నిందితురాలు జొహరాపురానికి చెందిన యాస్మిన్ అని గుర్తించారు. ఈరోజు ఉదయం నందికొట్కూరు వెళ్లి గొలుసును అమ్మడానికి సిద్ధమవుతుండగా జ్వరంరోడ్డులో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
పోలీసులు ఆమె వద్ద నుండి
ఒక తులం బంగారు గొలుసు
ఒక కత్తి, ఒక కత్తెర, ఒక సెల్‌ఫోన్
స్వాధీనం చేశారు.
నిందితురాలైన యాస్మిన్ ఇంటి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు, ఆమెకు భర్త షబ్బీర్ మరియు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దురుద్దేశపూర్వకంగానే నేరం చేశానని ఆమె అంగీకరించినట్లు వెల్లడించారు. ఆమెను న్యాయస్థానంలో హాజరు పరచగా, జడ్జి 15 రోజుల రిమాండ్ విధించారు.
ఈ కేసు ఛేదించడంలో కీలకపాత్ర పోషించిన మూడో పట్టణ సీఐ శేషయ్య, కానిస్టేబుళ్లు పరమేష్, రాముడు, సుచిత్రలను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# గుండాల కోన మానేరుపై ప్రాజెక్టు నిర్మించండి

## ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడండి.

**ఓబులవారిపల్లి డిసెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్.**

వై కోట అటవీ ప్రాంతంలో ప్రవహిస్తున్న గుండాలకోన మానేరు పై ప్రాజెక్టు నిర్మించి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడిగా డిమాండ్ చేశారు ఈ సంఘాల నాయకులు మంగళవారం వై కోట ప్రాంతంలోని గుండాలకోన ఏరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు తుఫాను సందర్భంగా వైకోట గుండాలకోన ఏరు ఉధృతంగా ప్రవహిస్తోంది ప్రజలు వైకోట నుండి బాలిరెడ్డిపల్లికి పోయే దారిలో ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని రైల్వే కోడూరు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి జయరామయ్య, ఓబులవారిపల్లి మండలం బికే యం యు అధ్యక్షులు కే వెంకటరమణ వైకోట చెరువులను సందర్శిస్తూ తుఫాన్ కారణంగా ఎక్కడైనా ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు తెలియపరచాలన్నారు మరి ముఖ్యంగా వైకోట గాదేల బాలి రెడ్డిపల్లి బాలాజీ నగర్ శివాజీ నగర్ ఇందిరా నగర్ నూకనపల్లి బోటు మీద పల్లి పరిసర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తతో ఉండాలని అలాగే వై కోట ఎగువనున్న గుండాల కోన పై మనేరు ఉధృతంగా



ప్రవహిస్తుదని గుండాల కోన పై మానేరు సాగిన ప్రతి సందర్భంలో ఇక్కడ నుంచి సుమారు రెండు టీఎంసీల నీరు వృధాగా సోమశిల ప్రాజెక్టుకు పోయి అక్కడ నుంచి వృధాగా సముద్రం పాలైపోతుందని రాష్ట్ర ప్రభుత్వం గమనించి నదులపై ప్రాజెక్టు నిర్మించితే, మా నీటిని మేమే నిలువ ఉంచుకోవడానికి మా నీటిని మేము కాపాడుకోవడానికి వై కోట ఎగువ ప్రాంతంలో ఒక ప్రాజెక్టు నిర్మించి ఓబులవారిపల్లి మండల ప్రజలని వారి ఆశయాలని ఆశల్ని అలాగే వైకోట గ్రామ ప్రజల ఆశయాలని నెరవేర్చి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలన్నారు ఎక్కడో ఉన్న కృష్ణ గోదావరి జలాలు తీసుకొచ్చి ఈ ప్రాంత చెరువులను నింపే దానికన్నా మా ప్రాంతంలోనే మా నీటిని నిలువ ఉంచుకోవడానికి ఒక ప్రాజెక్టు నిర్మించాలని అందుకు అనువైన స్థలం ఉందని ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజల పైన శ్రద్ధ ఉంటే ఆ ప్రాజెక్టు నిర్మించి ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధితో పాటు అలాగే వైకోట చెరువుకు ఉన్న రెండు అలుగులతో పాటు మూడో అలుగు నిర్మించి వైకోట కు పరమట ప్రాంతంలో ఉన్న వేల ఎకరాల భూమికి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అలాగే అక్కడ చాలా చెక్ డ్యాంలు ఉన్నాయని వాటిని కూడా నింపాలని వర్షాకాలంలో కూడా ఆ ప్రాంతంలో నీళ్లు లేక బోర్లు వేసుకోవాలంటే 1000 అడుగులు వేసిన నీళ్లు పడకపోవడంతో ఆ ప్రాంత రైతులు అప్పులు పాలై చాలా బాధలు పడుతున్నారని తెలియజేశారు వై కోట ఆలుగు నీళ్లతో ఆ ప్రాంతంలో నీళ్లు నిలువ ఉంచుకోవడానికి అవకాశం ఉంటే నీళ్లు ఉంచాలని అ ప్రాంతంలో భూగర్భజలాలు అత్యంత వేగంగా అడుగంటి పోతున్నాయని వారు తెలియజేశారు రాబోయే కాలంలో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వై కోట ఎగువ ప్రాంతంలో ప్రాజెక్టు కోసం భారీ ఉద్యమాలు చేస్తామని సందర్భంగా తెలియజేశారు.

## చంద్రబాబు ఆదేశాల ప్రకారం రామకుప్పం మండల, సింగసముద్రం గ్రామ పంచాయతీ కి చెందిన సాలమ్మా కి తిరుపతి నారాయణాద్రి హాస్పిటల్ లో ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ..

### ఎంపీడీఓ అనుమతితో సామాజిక సంక్షేమంలో పంచాయతీ వెల్ఫేర్ అసిస్టెంట్ . సురేష్ బాబు సమ్మిళిత కృషి.

**రామకుప్పం, 02 డిసెంబర్(రిపబ్లిక్ న్యూస్)**

రామకుప్పం మండలం సింగసముద్రం పంచాయతీ రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని సుబ్రహ్మణ్యం గారి తల్లి సాలమ్మ గారి ఆరోగ్యం బాగాలేక తిరుపతి నారాయణాద్రి హాస్పిటల్‌లో ఆర్ట్ ఆపరేషన్ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, రామకుప్పం ఎంపీడీవో అనుమతితో సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్ బాబు హాస్పిటల్‌ను సందర్శించి, పేదల సేవలో భాగంగా ఎన్టీఆర్ పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి కృష్ణప్ప, పంచాయతీ TDP సెక్రటరీ వాసు, పంచాయతీ తెలుగు యూత్ అధ్యక్షుడు అప్పోజి, ITDP బాలచంద్ర నాయుడు, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.




## రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీల్లో కర్నూలు జిల్లా విజయం

### మీదివేముల ZP హై స్కూల్ స్వాతి, మైత్రి మెరుపు

**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లా గన్నవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో ఉమ్మడి కర్నూలు జట్టు విజేతగా నిలిచింది. ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామ ZP హై స్కూల్ విద్యార్థులు స్వాతి, మైత్రి అద్భుత ప్రతిభతో జట్టుకు విన్నర్ కప్ అందించారు. వారికి శిక్షణనిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు శ్మల్లికార్జున, అరుణకుమారితో పాటు క్లాస్ టీచర్ శ్రీ రమణయ్యను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస యాదవ్ అభినందించారు.



## కేంద్ర మంత్రి గడ్కరి తో కర్నూలు టూ హైవే ఏర్పాటు పై చర్చించిన మంత్రి టీజి, కర్నూల్ ఎంపీ



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు టూ బళ్ళారి హైవే ఏర్పాటు పై కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరితో మంగళవారం రాష్ట్ర మంత్రి టీజి భరత్ ,కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సుదీర్ఘంగా చర్చించారు.. ఢిల్లీలో ని మంత్రి కార్యాలయంలో ఆయనతో సమావేశమైన వారు కర్నూలు టూ బళ్ళారి కి హైవే ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రాలను అనుసందానించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, వాణిజ్యం , పర్యాటకం మరియు ప్రాంతీయ అభివృద్ధి ని సులభతరం చేస్తుందని వివరించి ప్రతిపాదనలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజి భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ హైవే ఏర్పాటు పై కేంద్ర మంత్రి గడ్కరి సానుకూలంగా స్పందించారని తెలిపారు

## దాడి కేసులో ఇద్దరు ముద్దాయిలకు ఏడాది జైలు శిక్ష

### వేగవంతమైన విచారణతో నేరం రుజువు

**- కోర్టు తీర్పుబీ సాక్ష్యాలను నిరూపించిన ఏపీపీ గోపాలకృష్ణకు, సాక్షులను సమయానికి కోర్టుకు అందించిన సిబ్బందికి ఎస్పీ ప్రత్యేక అభినందనలు**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 2)**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ దిశానిర్దేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి నేరస్తులకు శిక్షలు పడేలా కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నారు.



ఈ కార్యక్రమంలో భాగంగా, కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం. 333/2018 (%ఖ/ా 323, 417, 354, 506, 509 తీ/ష 34 ఖాజ%) కేసులో ఉప్పరి లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నిందితులు పిడతల వెంకటస్వామి మరియు పిడతల లక్ష్మీదేవిపై విచారణ జరిగింది. విచారణలో నేరం రుజువై, కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు జడ్జి అనిల్ కుమార్ ఇద్దరు ముద్దాయిలకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించారు అని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో శిక్ష పడేందుకు ప్రభుత్వ అభియోగాధికారి (ఏపీపీ) గోపాలకృష్ణ వాదనలు, సాక్ష్యాలను సమర్థంగా నిరూపించడం కీలకంగా నిలిచింది. అదేవిధంగా, విచారణ త్వరగతిన పూర్తికావడానికి సాక్షులను కోర్టుకు సమయానికి అందించిన కానిస్టేబుల్స్ తిక్క స్వామి మరియు జాన్సన్ లను ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేసిన బోలా శంకర్ సేవాసమితి.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్.**

గత మూడు రోజులుగా నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ద్విత్వ తుఫాన్

నేపథ్యంలో కూలికెళితే గాని పూట గడవని రోజువారి కూలిలు పనులులేక ఇబ్బందులు పడుతూ రెక్కాడితే గాని డొక్క ఆడని పరిస్థితుల్లో ఉన్న నిరుపేద కుటుంబీకులకు రైల్వేకోడూరు పట్టణంలో మంగళవారం భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షులు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం భూల శంకర్ సేవా సమితి అధ్యక్షులు మండల నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిత్వ తుఫాను గత వారం రోజులుగా కురుస్తున్న నేపథ్యంలో రోజు వారి శ్రామికులు పూట గడవని



పరిస్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకొని మానవతా దృక్పథంతో మా వంతు సహాయంగా నిరుపేద శ్రామికుల కుటుంబాలకు ఆహార పొట్లాలు పంపిణీ చేయడం చాలా ఆనందదాయకంగా ఉందని తెలియజేసుకుంటూ, సామాజిక మధ్యమాల ద్వారా మా యొక్క సేవలు ప్రతి ఒక్కరికి తెలిసి నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తారని ఒక దృఢ సంకల్పంతో ఫోటోలు వీడియోలు తీయడం జరుగుతుందని కావున మ సేవా సమితి ద్వారా జరుగుతున్నటువంటి సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని మరింత మంది సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భోళా శంకర్ సేవా సమితి సభ్యులు చెన్నం శెట్టి రమేష్, వాసా బాబు, రాజేశ్వరమ్మ, తన్నీరు, ఆంజనేయులు, కొప్పుల శంకరయ్య,కిన్నెర శేఖర, శివ, పెనుగొండ సుబ్బరాయుడు, యనమాల చైతన్య, దామర్ల సిద్దయ్య, మల్లెల మణి, చెన్నం శెట్టి పురుషోత్తం పాల్గొన్నారు.

## జోరువానలో తాసిల్దార్ కోనేటి అమర్నాథ్ సుడిగాలి పర్యటన

**ఓబులవారిపల్లి డిసెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్.**

జోరుగా ఎడతెరిపి లేకుండా దంచి కురుస్తున్న దిత్వా తుపాను లెక్కచేయకుండా రైల్వేకోడూరు పరిసర ప్రాంతాలు సెట్టిగుంట పంచాయతీ పరిధిలోని యానాదిపల్లి అరుంధతి వాడ తదితర గ్రామాలను రైల్వే కోడూరు మండలం తహసిల్దారు కోనేటి అమర్నాథ్ మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు,

ఈ ప్రాంత గ్రామ సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులతో కలిసి జోరు వానను కూడా లెక్కచేయకుండా గ్రామ సమస్యలపై పర్యటించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ దళిత, గిరిజన గ్రామాలలో ఉన్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడానికి నిరంతరం రెవెన్యూ యంత్రాంగం సిబ్బంది సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు, దళిత, గిరిజన గ్రామాలలో ఎక్కువ స్మశాన వాటికలు లేక స్మశానం వాటికలు ఉన్నచోట వాటికి దారి లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు, కొన్ని గ్రామాలలో స్మశానాలు కొంతమంది అగ్రకులస్తులు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని దళిత, గిరిజనులకు చెందిన స్మశాన వాటికలతో పాటు దళితులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను ఆక్రమిస్తే కఠినమైన చర్యలు



తీసుకుంటామని వారి పైన ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆయన ఈ సందర్భంగా భూ కబ్జాదారులను హెచ్చరించారు, తుఫాను దాదాపు 3 రోజులు నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తూ ఉన్నటువంటి సందర్భంలో గ్రామీణ ప్రాంతాలలో నీటి సౌకర్యం ,రోడ్లో, కరెంటు విద్యుత్ ద్వారా ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తతో పాటు మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు గ్రామాలలో తుఫాను కారణంగా ప్రజలు. మరియు రైతులు పంటలు నష్టపోకుండా పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ,ఇండ్లు స్థలాలు లేని వారికి



వెంటనే అప్లికేషన్లు పెట్టుకుంటే వాళ్లకు ఇండ్ల స్థలాలు చూపించడానికి స్థానిక ఎమ్మెల్యేతో చర్చించి ఇల్లస్థలాలు లేని వారికి ఇండ్లు స్థలాలు ఏర్పాటు చేసి ఇల్లు కూడా కట్టించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు, భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములు కూడా పంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు, ఈ సుడిగాలి పర్యటనలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, సహాయ కార్యదర్శి పండు గోల మణి పలువురు సంబంధిత శాఖ అధికారులు యానాదిపల్లి గ్రామ ప్రజలు కళ్యాణి, సుబ్బమ్మ, నరసమ్మ, లక్ష్మమ్మ, సుబ్బరాయుడు, రమణయ్య, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

## విశాఖపట్నంలో జరిగే అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయండి

### ఆశ వర్కర్లకు సిఐటియూ పిలుపు

**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలోఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని తక్షణంగా ఆశ వర్కర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో మోడీ పెంచుతామన్న 3000 రూపాయలను వెంటనే పెంచాలని అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా వేతనాలు పెంచాలని నన్నూరు గ్రామంలో జరిగిన ఆశ వర్కర్ల సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఏం గోపాల్ ఓర్వకల్ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ షాజహాన్ జి శ్రీధర్ డిమాండ్ చేశారు నన్నూరు పిహెచ్సి ఆశ వర్కర్ల సమావేశం ఉదయం 9 గంటలకు జరిగింది. సిఐటి యూ నాయకులు ఆశ వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ. డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 5వ తారీఖు విశాఖపట్నంలో మహాసభలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు దేశంలో కార్మికులు స్కీం వర్కర్లు ఎదుర్కొంటున్న



సమస్యలపై ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తారని వారు వివరించారు. 2026 జనవరి 4వ తేదిన లక్ష మందితో విశాఖపట్నం నగరంలో భారీ కార్మిక ప్రదర్శన ఉంటుందని అందులో అన్ని రంగాల స్కీమ్ వర్కర్లు పాల్గొని ప్రదర్శనను జయప్రదం చేయాలని వారు కోరారు. ఆశ వర్కర్ల నాయకులు కాంతమ్మ, సరోజ, సుశీల ,సుజాత, వై రేణుక, నాయకులు దస్తగిరి ఎర్రమళ్ళతదితరులు పాల్గొన్నారు



# కానిస్టేబుల్ కుటుంబానికి అండగా సహచర ఉద్యోగులు

**జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రూ. 4,31,200 నగదు అందజేత**



**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి సహచర ఉద్యోగులు మానవత్వాన్ని చాటుకున్నారు. చేయి చేయి కలిపి సహచరుడి కుటుంబానికి అండగా మేమున్నామని నాలుగు లక్షలకు పైగా సేకరించారు. యజమాని చనిపోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతోందని, ఎలాగైనా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో సహచరులు ఆర్థిక సాయం అందించేందుకు ముందడుగు వేశారు. అందులో భాగంగా సేకరించిన ఆ మొత్తాన్ని సహచరులు జిల్లా ఎస్పీతో కలిసి మంగళవారం మృతుడి కుటుంబానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ చేతుల మీదుగా రూ. 4,31,200 నగదు ఇచ్చి ఆర్థిక చేయూతనందించారు. వివరాలలోకి వెళితే .... అనంతపురం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న సతీష్ కుమార్ ఇటీవలే మృతి చెందాడు. 2011 బ్యాచ్ నకు చెందిన బ్యాచిమేట్లు ఆర్థిక సాయం అందించాలనే ఉద్దేశ్యంతో రూ. 4,31,200 నగదును పోగుచేశారు. ఈ మొత్తాన్ని జిల్లా ఎస్పీ చేతులు మీదుగా మృతుడి భార్య మంజుకు అందజేశారు. 2011 బ్యాచ్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ అబ్దుల్ జన్మదిన వేడుకలు.



**గుత్తి నవంబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో గత 26సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో ఉంటు ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశలో ముందంజలో వుంటూ నిజాలను నిర్భయంగా , అన్యాయాలను , అరాచక శక్తులపై వార్త పత్రికలో వార్తలు ప్రచురిస్తూ గుత్తి పట్టణ ప్రజలకు సేవలు అందిస్తున్న గుత్తి సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ సుభాన్ జన్మదినం ను మంగళవారం గుత్తి పట్టణ వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో గుత్తి వైసీపీ పట్టణ కన్వీనర్ మాజీ కన్వీనర్ కప్పలబండ మధుసూదన్ రెడ్డి,హుసేన్ పీరా అధ్యక్షతన అబ్దుల్ కి ఘనంగా సన్మానం చేశారు.అనంతరం కేక్ కటింగ్ చేపించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇలాగే నిండు నూరేళ్ల ఉండాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు సీవీ. రంగారెడ్డి,రంగస్వామి,రమేష్ రెడ్డి, కౌన్సిలర్లు నజీర్అహమ్మద్,వరదరాజులు,హమ్మలి,రామంజి,అబ్దుల్ రౌఫ్,మలికార్జున,సునీల్ కుమార్,బ్రహ్మ కుమార్,పోలీస్ అబ్దుల్, మా బాషా,అరుణ్ కుమార్,లక్ష్మి నారాయణ,రామస్వామి,రాజేష్,పెద్దా హరిబాబు,బెస్తచిరు,దేవావరం తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన.

**గుత్తి డిసెంబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)**




గుత్తి పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి.నిర్మల,మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక, కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున, మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలోని సిపిఎం పార్టీ నాయకుడు పెంచలయ్యని గంజాయి ముఠా కామాక్షమ్మ తదితరులు హత్య చేశారు.వారిని వెంటనే శిక్షించాలని సిపిఎం పార్టీగా నెల్లూరు జిల్లాలో ఈరోజు బంద్ కు పిలుపునిచ్చారు బంద్ కు మద్దతుగా ఈరోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,నెల్లూరు జిల్లాలోని ఆర్డిటి కాలనీలో నివసిస్తున్న సిపిఎం పార్టీ యువ నాయకుడు పెంచలయ్య కళాకారుడు గంజాయికి వ్యతిరేకంగా స్కూల్ ల దగ్గర కాలేజీల దగ్గర యువతకు పాటలు పాడుతూ అవగాహన కల్పిస్తున్నాడని గంజాయి ముఠాకి చెందిన కామాక్షమ్మ మరియు వారి అనుచరులు నవంబర్ 29 తేదీ 19 సార్లు కత్తితో పొడిచి పొడిచి చంపేశారు ఎక్కడ చూసినా గంజాయి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా సరఫరా జరుగుతున్నాయి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మత్తుపదార్థాల ముఠాలను ఎక్కడికక్కడ అరెస్టు చేసి గంజాయి నిర్మూలనకు సమర్ధవంతంగా పనిచేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరిగింది ఇప్పటికే మత్తు పదార్థాలు సేవించి యువకులు మహిళలని చిన్నపిల్లల్ని అత్యాచారాలు చేసి చంపడం జరుగుతుంది. ఎన్నో సందర్భాల్లో మహిళల పైన అత్యాచారాలు జరిగి చిన్నపిల్లల పైన అత్యాచారాలు జరిగినప్పటికీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం వాటి పైన దృష్టి పెట్టి గంజాయి మాఫియాలను అరికట్టలేకపోతున్నారని మండిపడ్డారు రాబోవు దినంలో మత్తు పదార్థాలు అరికట్టకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాలు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు పెంచలయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యతలు వహించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి.నిర్మల,మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక, కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్, నాగరత్నమ్మ,మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు శుభాకాంక్షలు

# తిరుపతి ఆగస్టీన్



**గుత్తి డిసెంబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి మండలం ధర్మపురం గ్రామం పుట్టినరోజు జరుపుకుంటున్న రిపోర్టర్ తిరుపతి నరసింహులు కుమారుడు తిరుపతి ఆగస్టీన్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నానమ్మ జయలక్ష్మి అమ్మమ్మ కమలమ్మ తాతయ్య ఓబులపతి ప్రసాద్ అక్క విజయ్ కుమారి అన్న డేవిడ్ రాజు చెల్లెలు మహిమ మెరిసి పెద్దప్ప పెద్దమ్మ పిన్ని బాబాయ్ లు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకొనుచు దేవుని ప్రార్థిస్తున్నాము

# అన్నదాత కష్టాలు వర్ణనాతీతం

- ఏ పంటకూ మద్దతు ధర కల్పించలేని దయనీయం
- విత్తనం, ఎరువుల నుంచి పంట విక్రయం వరకు అవస్థలే
- సీమను రైతు ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దు
- రైతులను ఆదుకోకుంటే రోడ్లను దిగ్బంధనం చేస్తాం
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరిక
- అన్నదాతలెవరూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని విన్నపం




**అనంతపురం వ్యవసాయం, డిసెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం రోడ్డుపై నిలబడే పరిస్థితి తెచ్చారని వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక 18 నెలల నుంచి ఏ పంటకూ మద్దతు ధర కల్పించలేదని మండిపడ్డారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. విత్తనం నుంచి ఎరువులు, పంట విక్రయం వరకు రైతాంగం రోడ్డెక్కే పరిస్థితులు తెచ్చారని విమర్శించారు. రైతుల కష్టాలు ఏ ప్రజాప్రతినిధికీ పట్టడం లేదని.. చెవులు, కళ్లున్నా వినలేని..చూడలేని స్థితిలో వాళు న్నారని విమర్శించారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలోనూ రైతులు తీవ్రంగా నష్టపోయారని..ఈ ఖరీఫ్లోనూ అదే పరిస్థితి వచ్చిందన్నారు. పంట మార్పిడి చేసుకున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదని అన్నారు. ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లాలో ఈ ఏడాది లక్ష ఎకరాలు బీడుగా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలు దిగుబడులు రావడం లేదని, వచ్చిన పంటను అమ్ముకుందామన్నా గిట్టుబాటు ధరలు ఉండడం లేదని చెప్పారు. కనీస మద్దతు ధర ప్రకటించినా ఒక్క పంటనూ మద్దతు ధరకు కొనుగోలు చేయలేదని మండిపడ్డారు.

## మీసం మెలేస్తున్న దళారులు

రైతులను ఆదుకునే విషయంలో సీఎం చంద్రబాబు మాటలకే పరిమితం అవుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. రైతులు మీసాలు మెలేసేలా చేస్తానని చంద్రబాబు చెబుతున్నారని, వాస్తవానికి కూటమి ప్రభుత్వం అండతో దళారులు మాత్రమే మీసాలు మెలేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో అరటి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రత్యేక రైళ్లు వేసి, సబ్సిడీలు అందించి అరటి, చీనీ పంటలను ఎగుమతి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో అరటి టన్ను రూ.30 వేలు పలికితే నేడు రూ.2 వేలకు పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని చురకలంటించారు. రైతులు రోడ్డుపాలవుతుంటే ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

## ఏ పంటకైనా మద్దతు ధర కల్పించారా

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 18 నెలలుగా ఏ పంటకైనా మద్దతు ధర కల్పించారా? అని అనంత ప్రశ్నించారు. జిల్లాలో వేరుశనగ పంట 2.25 లక్షల ఎకరాల్లో సాగు చేస్తే ఎంఎస్పీ ధర రూ.7200 ఉంటే రూ.5300 నుంచి రూ.6100కు అమ్ముకునే పరిస్థితి ఉందన్నారు. వరి పంట పరిస్థితీ అదేనన్నారు. జిల్లాలో సుమారు 66 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తే మద్దతు ధర లభించడం లేదని అన్నారు. పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఇప్పటికే జూన్లో వేసిన పంటను దున్నేశారని తెలిపారు. పత్తి పంట రకాన్ని బట్టి ఎంఎస్పీ ధర రూ.7700 నుంచి రూ.8100 ఉంటే ప్రస్తుతం రూ.5500 నుంచి రూ.6100లోపే పలుకుతోందని చెప్పారు. సజ్జలు కనీస మద్దతు ధర రూ.2700 ఉంటే రైతుకు రూ.1800 కూడా దక్కడం లేదన్నారు. చీనీ టన్ను గతంలో రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు పలికితే నేడు రూ.18 వేలు మాత్రమే ఉందన్నారు. జిల్లాలో కందులు ఎన్నడూ లేని విధంగా 2.50 లక్షల ఎకరాల్లో సాగు చేశారని.. రూ. 8000 ఎంఎస్పీ ఉంటే రూ.6 వేలు కూడా రావడం లేదని అన్నారు.

## ధైర్యముంటే రండి..రైతుల వద్దకు వెళ్దాం

జిల్లా రైతాంగం దయనీయ పరిస్థితుల్లో రోడ్డుమీదకు వస్తుంటే ప్రజాప్రతినిధులు మాత్రం ప్రతిపక్షాలను విమర్శించడానికి మాత్రమే పరిమితం అవుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ధైర్యముంటే గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్దాం రండి అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో వ్యవసాయశాఖ మంత్రి వ్యవసాయం తప్పితే అన్నీ మాట్లాడతారని ఎద్దేవా చేశారు. జిల్లాలో ఏ పంటనూ కొనుగోలు చేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదని మండిపడ్డారు. పత్తి పంట కొనుగోలుకు పెద్దవడుగూరు, గుత్తిలో కేంద్రాలు పెడతామని చెప్పినా ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. మొక్కజొన్న పంటను ఎంఎస్పీ ధరకు కొనుగోలు చేయాలని సాక్షాత్తూ ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు లేఖ రాసినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ఇవ్వాల్సిన డబ్బులను తొలి ఏడాది ఎగ్గొట్టారని మండిపడ్డారు. ఈ ఏడాది 14 వేలు ఇచ్చామని చెప్పుకుంటున్నా రైతుకు కలిగిన ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్లక్ష్యపు చర్యల కారణంగా పంటను బట్టి ఎకరాకు రూ.50 వేల నుంచి లక్ష వరకు రైతు నష్టపోయాడని తెలిపారు. మాటలతో మభ్యపెట్టడం ప్రజాప్రతినిధులకు అలవాటుగా మారిందని అన్నారు.

## సీమను ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దు

రాయలసీమను హార్టికల్చర్ బోన్గా కాదు.. రైతుల ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దని అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ప్రజాప్రతినిధులు గ్రామాలకు వెళ్లి రైతులకు ధైర్యం చెప్పాలని సూచించారు. రూ.50 వేల కోట్లతో సీమను ఆదుకుంటామని చెప్పడం కాదని, ముందుగా రైతు పండించిన పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయాలని అన్నారు. రూ.50 వేల కోట్ల మాటలు పక్కన పెట్టి రూ.200 నుంచి రూ.300 కోట్లు ఖర్చు పెట్టి అరటిని కొనుగోలు చేసి స్కూళ్లు, హాస్టళ్లకు సరఫరా చేయొచ్చు కదా? అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రులు తక్షణం స్పందించి పంటలను ఎంఎస్పీ ధరలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికై రాష్ట్రంలోని రైతాంగం పరిస్థితులను వైఎస్ జగన్మోహన్రెడ్డి దేశం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు.

## రైతుల తరపున రోడ్ల దిగ్బంధనం

రైతులు పండించిన అన్ని పంటలను కనీస మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి రోడ్లు దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ మనసు, నా మనసు ఒకటేనని చంద్రబాబు అంటున్నారని, మీ ఇద్దరి మనసులూ రైతు సమస్యల పరిష్కారంపై నిమగ్నం చేయండని చురకలంటించారు. రైతులు పండించిన పంటలకు మాత్రం గిట్టుబాటు ధర ఉండడం లేదని, కానీ మార్కెట్లో వినియోగదారులకు ఏ పంట ధర అయినా తగ్గిందా? అని ప్రశ్నించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, మీ తరపున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీలు కూడా పోరాటాలు చేస్తాయని స్పష్టం చేశారు. ఇందుకోసం త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు.

# హిడ్మా బూటకపు ఎన్కౌంటర్

**: కేంద్రం అటవీ ఖనిజా సంపదను, గిరిజన భూములను అదానీ, అంబానీ లకు దోచి పెట్టడానికే మావోయిస్టులపై కుట్రలు!"**

**"అమిత్ షా మావోయిస్టు అంతం వాగ్దానం అసాధ్యం.**

**- బహుజన సేన - రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చందు**




**మదనపల్లి 02,డిసెంబర్(రిపబ్లిక్ న్యూస్)**

హిడ్మా గారిని మరియు గిరిజనుల్ని మావోయిస్టుల పేరుతో బూటకపు ఎన్కౌంటర్ చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం. అమిత్ షా గారు మార్చి 26వ తేదీ లోపు మావోయిస్టులను అంతం చేసి మావోయిస్టులు లేని భారతదేశాన్ని తెస్తామని మాట్లాడుతున్నారు. ఇది అనితర సాధ్యము, అసాధ్యం ఎర్ర జెండా భూమి బతుకున్నంతకాలం ఎర్ర జెండా బతికే ఉంటదని, ఈ దేశంలో పేదరికం, అసమానత్వం కులవివక్ష, దోపిడి అణిచివేత ఉన్నంతకాలం ప్రజాస్వామ్య పోరాటాలు వస్తూనే ఉంటాయి. అమిత్ షా, మోడీ లాంటి వాళ్లు వచ్చి పోతుంటారు, కానీ శాశ్వతంగా సమస్య ఉన్నంత కాలం ప్రజా పోరాటాలు బతికుంటాయని తెలియజేస్తూ వేల ఎకరాల భూములను ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ బోర్డర్లో ఉన్న 13 రకాల ఖనిజ సంపదను అదాని, అంబానీలకు దోచిపెట్టడానికే ఇప్పటికే ఎకరం ఒక రూపాయి చొప్పున ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో 1600 ఎకరాల అటవీ భూములను అప్పగించారు. పనులు కూడా ప్రారంభించారనే విషయాన్ని మనం మీడియా ద్వారా తెలుసుకోవచ్చు. ఈ సంపదనంతా దోచిపెట్టడానికి అడ్డుగా ఉన్న మావోయిస్టు పార్టీని అంతం చేసే కుట్రలో భాగంగా ముందుగానే కుట్రలు చేసే వ్యక్తుల ద్వారా హిడ్మా గారు ఎక్కడ ఉన్నారో తెలుసుకొని, ఆయనను "మేము లొంగిపోతాం" అని చెప్పినా కూడా ఉద్దేశపూర్వకంగా, భవిష్యత్తులో ఎవరి వల్ల ప్రమాదం ఉందో వాళ్లందరినీ గుర్తించి పక్కకు తీసుకెళ్లి చంపేసి, తరువాత ఐదు రోజులు ముందు ఛత్తీస్గఢ్ ఉపముఖ్యమంత్రి హిడ్మా గారి తల్లి దగ్గరకు వెళ్లి "నీ బిడ్డను లొంగిపోమని చెప్పు, ఎందుకు ఈ పోరాటాలు" అని చెప్పి, హిడ్మా గారి దగ్గర కూర్చొని భోం చేసి చిలక పలుకులు పలికిన ఆ ఉపముఖ్యమంత్రి కపట నాటక వాక్యాలను కూడా మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది ప్రీ ప్లాన్డ్గా హిద్మా గారిని ముందే చంపి, వారి అనుచరులను తరువాత ఐదు రోజుల తర్వాత 30 మందిని అతి ఘోరంగా హత్య చేశారు, దీనిని ఒక ఎన్కౌంటర్గా భావించ కూడదు ఎన్కౌంటర్ అంటే పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరిగితేనే ఎన్కౌంటర్ అంటారు, కానీ నిరాయుధుల్ని చేసి చంపడాన్ని ఎన్కౌంటర్ అనరుబీ ఇది బూటకపు ఎన్కౌంటర్, ఇది ప్రభుత్వ హత్యలే, ఇది కేంద్ర ప్రభుత్వ హత్యలే. ఖచ్చితంగా మోడీ గారు, అమిత్ షా గారు తగిన మూల్యం భవిష్యత్తులో చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తూ%ొ% జై భీమ్.

# వ్యాది నిరోధక శక్తి .... టీకాలు

## డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి






**అనంతపురం వైద్యం, డిసెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆదేశాల మేరకు జిల్లా వ్యాది నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాది నిరోధక టీకాల కార్యక్రమం ఈనెల డిసెంబర్ 21, 22, 23, తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5, సంవత్సరం లోపల పిల్లలకి పల్స్ పోలియో వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమం చేపట్టనున్నారు. నేషనల్ ఇమ్యునైజేషన్ డేలో భాగంగా మొదటి రోజు ఆరోగ్య సిబ్బందికి కేటాయించిన పోలియో కేంద్రం నందు పోలియో చుక్కల కార్యక్రమం చేపట్టాలని రెండో రోజు, మూడో రోజులలో ఇంటింటికి వెళ్లి మొదటి రోజు పోలియో చుక్కలు పొందని పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా ఐదు సంవత్సరములు లోపు పిల్లలు అందరికీ పోలియో వ్యాక్సిన్ వేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 2,83,430 మంది 0, నుంచి 5, సంవత్సరముల పిల్లలు వున్నారని వారు తెలిపారు. అందరికీ పోలియో వ్యాక్సిన్ వేసి 100 శాతం లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా మంగళవారం జిల్లాలో పనిచేయుచున్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో వైద్యాధికారులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా అమలుపరిచి రాష్ట్రంలో మొదటి స్థానంలో రావాలని జిల్లా వ్యాది నిరోధక టీకాల శశిభూషణ్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓబులు, డి ఎం ఓ, డాక్టర్ విష్ణుమూర్తి, ఎఫ్ డి పి, కిషోర్ కుమార్, డిపిఓ, డి ఎస్ వి రాజు, డిస్టిక్ వాక్సిన్ స్టోర్ మేనేజర్, జగన్నాథం ఎన్ హెచ్ ఎం, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు,

# రాజ్యాంగాన్ని రక్షించడంలో న్యాయవాదుల పాత్ర కీలకం

## -పి. గురు ప్రసాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):**
న్యాయవాదులు రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించాలని అఖిలభారత న్యాయవాదుల సంఘం అనంతపూర్ బార్ అసోసియే అధ్యక్షులు పి. గురు ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ నందు అఖిల భారత న్యాయవాదుల సంఘం(ఐలు ) ఆధ్వర్యంలో కరపత్రంలు విడుదల చేశారు. ఈ సందర్భంగా అనంతపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.గురు ప్రసాద్ , ఐలు అధ్యక్షులు జి సీతారాం మాట్లాడుతూ ఈ నేల14న ఉదయం 10 గంటలకు డ్రామా హాల్, ఆర్ట్స్ కాలేజ్, అనంతపురంలో భారత రాజ్యాంగం పరిరక్షణపై సదస్సు నిర్వహించనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంతి న్యాయమూర్తి మధ్యప్రదేశ్ హైకోర్టు జస్టిస్.కె.చంద్రు హాజరవుతున్నారని తెలిపారు. అందులో భాగంగా భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ వాటిలో ఒకటిగా ప్రశంసలు పొంది ఉందన్నారు. సమాజాలు, కులాల రూపంలో మనలాంటి వైవిధ్యభరితమైన సమాజాన్ని కలిపి ఉంచడానికి అవసరమైన ప్రతి లక్షణమూ ఇందులో ఉందన్నారు. సంస్కృతులు, భాషలు, ఆర్థిక పరిస్థితులు ఇది ప్రతి పౌరుడికి సమాన హక్కులకు హామీ ఇస్తుందన్నారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అని, సార్వభౌమాధికారం, సోషలిస్ట్, లౌకిక, ప్రజాస్వామ్య దేశమని పీఠిక స్పష్టంగా పేర్కొనబడిందన్నారు. రిపబ్లిక్, రాజ్యాంగం యొక్క సమాఖ్య స్ఫూర్తి రాష్ట్రాలు తమ ప్రత్యేక గుర్తింపులను పరిరక్షించడానికి, అభివృద్ధి చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు.అదే సమయంలో వారి హక్కులకు రాజీ పడకుండా కలిసి ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



ఈ.వెంకటరాముడు ఉపాధ్యక్షులు ధర్మ సింగ్ నాయక్ మాట్లాడుతూ దురదృష్టవశాత్తు, ఇటీవలి పరిణామాలు ఈ ప్రాథమిక లక్షణాలను తీవ్రంగా బెదిరిస్తాయన్నారు.రాజ్యాంగానికి ఉద్భవిస్తున్న బెదిరింపులని ఆయన వ్యక్తపరిచారు.
రాష్ట్రాల అధికారాలు క్రమపద్ధతిలో ఆక్రమించ బడుతున్నాయన్నారు. వాటిని కేవలం స్థానిక సంస్థలుగా మార్చారన్నారు. రాష్ట్రాల ఆర్థిక బలహీనతను సద్వినియోగం చేసుకుంటూ, కేంద్ర ప్రభుత్వం సైద్ధాంతిక ప్రేరేపిత విధానాలను రుద్దుతోందన్నారు. ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా, సమాఖ్య స్ఫూర్తి తీవ్రంగా క్షీణించిందని తెలియజేశారు. నిలబెట్టుకుంటానని ప్రమాణం చేసేవారు. రాజ్యాంగం ఉల్లంఘించబడుతోంది, దాని రక్షణ ఎందుకు అవసరం, మనం చర్య తీసుకోవడంలో విఫలమైతే, కష్టపడి సంపాదించిన స్వేచ్ఛను మత, నిరంకుశ బలిపీఠం వద్ద త్యాగం చేయవచ్చు
కాబ్బటి రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన అవసరం న్యాయవాదుల పాత్ర చాలా కీలకం అని పేర్కొన్నారు.
ఈనెల 14న జరిగే సమావేశానికి పి.గురుప్రసాద్ అధ్యక్షుడు, బార్ అసోసియేషన్ అనంతపురం. నార్రా శ్రీనివాస్ రావు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది, ఐలు జాతీయ కార్యదర్శి మరియు డాక్టర్ ఎం. గేయానంద్, మాజీ సభ్యుడుశాసన మండలి, ఆంధ్రప్రదేశ్, జన విజ్ఞాన వేదిక తదితరులు అతిథులుగా హాజరుకానున్నారుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత న్యాయవాదుల సంఘం ఐలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరమాసప్ప సతీష్, జిల్లా సహాయ కార్యదర్శి జి సి ప్రకాష్, ధర్మ సింగ్ నాయక్, ప్రకాష్ , జావీద్ , సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# మిశ్రమ పంటల సాగుతో రైతులకు ఆదర్శంగా రఘురామ్

## శనగ-కంది-వాము పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 2)**
ఒకే పంటపై ఆధారపడకుండా మూడు రకాల పంటలను సాగు చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న మద్దికెర మండలానికి చెందిన రైతు రఘురామ్‌ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి స్వయంగా సందర్శించి అభినందించారు. శనగ, కంది, వాము పంటల సాగు విధానాన్ని కలెక్టర్ మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.పంటల ఖర్చులు, విత్తనాల కొనుగోలు, ఎకరాకు అవసరమైన విత్తనాల వాడకం వటి అంశాలపై కలెక్టర్ రైతును వివరణ ఆరా తీశారు. దీనికి స్పందించిన రఘురామ్ ప్రతి పంటకు ఎకరాకు 20 నుంచి 25 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని, దిగుబడి బాగా వస్తే ఎకరాకు 15 వేల రూపాయల మేర లాభం పొందవచ్చని తెలిపారు.రైతు మాట్లాడుతూ శనగకు జే జి-11, వేరుశనగకు కె-6 వెరైటీ విత్తనాలు సబ్సిడీపై పొందుతున్నట్లు, కందికి ఎల్ ఆర్ జి విత్తనాలు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని చెప్పారు. కొత్త రకాల విత్తనాలు కూడా మార్కెట్లోకి వచ్చాయని, వాటిని ఉచితంగా ఇవ్వాలని, కందిపంటకు ప్రొక్యూర్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలనే అభ్యర్థనను రైతు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, మద్దికెర తహశీల్దార్ నాయక్, వ్యవసాయ అధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శిగా యుగంధర్ రెడ్డి

## శుభాకాంక్షలు తెలిపిన క్రీడా గ్రామానికి చెందిన క్రీడాకారులు వారి తల్లిదండ్రులు





**అనంతపురం క్రీడలు, డిసెంబర్ 02, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా క్రికెట్ సంఘం నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్ రెడ్డికి క్రీడా గ్రామానికి చెందిన క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్ రెడ్డి ముందుగా ఆర్ డి టి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా క్రికెట్ క్రీడారంగంలో అనుభవం ఉన్న క్రీడాకారులు జిల్లాలో ఎంతో మంది ఉన్నారన్నారు. పట్టుదల,క్రీడలలో రాణించాలనే వారికి ఆర్ డి టి సంస్థ వారికి అవకాశం కల్పించి అన్నివిధాల వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆయన తెలిపారు. క్రీడాకారులు ఆర్ డి టి సంస్థ అందజేస్తున్న క్రీడా సేవలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని కోరారు. జిల్లా క్రికెట్ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.తనకు అప్పజెప్పిన బాధ్యతను నిష్పక్షపాతంగా నిర్వహిస్తానన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఆర్ డి టి సంస్థ అధునాతన సౌకర్యాలతో గొప్ప శిక్షణ ఇస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్ డి టి సంస్థ అందజేస్తున్న సేవలు వెలకట్టలేనివని తెలియజేశారు. అందులో భాగంగా జిల్లాలో ఆర్డిటి సంస్థ అందిస్తున్న క్రీడా సేవలు క్రీడాకారులకు గొప్ప వరమన్నారు. ఆర్డిటి క్రీడా ప్రాంగణం మన జిల్లాలో ఏర్పాటు కావడం జిల్లా ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని తెలియజేశారు. పేద బడుగు బలహీన వర్గాల్లో వెలుగును నింపిన ఆర్డిటి సంస్థ కు జిల్లా ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన యుగేందర్ రెడ్డి పట్ల క్రీడా గ్రామానికి చెందిన క్రీడాకారులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రీడా గ్రామానికి చెందిన క్రీడాకారులు వారి తల్లిదండ్రులు, క్రీడా కోచ్ లు కలిసి యుగంధర్ రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ప్రవీణ్, మధు నాయక్, హిమాయతుల్లా, వర్ల శంకర్, శ్రీనివాస్, గిరి, శేఖర్, రమేష్, నల్లప్ప, ముత్యాలు, కృష్ణ రెడ్డి, వీర, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో శానిటేషన్ మరింత మెరుగుపడాలి

## నూతన సూపర్వైజర్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

## క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్, మెప్మా అధికారులతో సమావేశం



**అనంతపురం కార్పోరేషన్ ,డిసెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో గతంలో కన్నా పారిశుధ్యం మెరుగుపడిందని.. నగరంలో ఎక్కడా సమస్య లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని నూతన శానిటరీ సూపర్వైజర్లకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం మున్సిపల్, మెప్మా అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, సీపీఓ అశోక్ కుమార్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఎంహెచ్ఓ నరసింహులు, నూతన శానిటరీ సూపర్వైజర్లు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా నగరంలో పారిశుద్ధ్యంపై అక్కడక్కడ వస్తున్న ఫిర్యాదుల మీద ఎమ్మెల్యే ఆరా తీశారు. గత ప్రభుత్వంలో లాగా నిర్లక్ష్యంగా ఉంటే కుదరదని, ఖచ్చితంగా సిబ్బందితోపాటు అధికారులు కూడా క్షేత్రస్థాయిలో ఉండాలని సూచించారు. నూతన సూపర్వైజర్లు దీనిని బాధ్యతగా తీసుకొని పనిచేయాలని ఆదేశించారు. ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరిస్థితి ఏంటన్నది తెలుసుకోవాలన్నారు. ప్రజల నుంచి ఎక్కడా ఫిర్యాదులు రాకూడదని ఎమ్మెల్యే అన్నారు. మరోవైపు మెప్మా అధికారులు తృప్తి క్యాంటీన్లు, స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం లబ్ధిదారులను ఎంపిక చేయాలని.. అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# కర్నూలు జిజిహెచ్ బ్లడ్ బ్యాంక్‌కు రాష్ట్రంలో ఫస్ట్ ర్యాంక్

## ఏడాదిలో 11,531 రక్త యూనిట్లు సేకరణ వైద్యసేవల్లో శ్రేష్ఠతకు గుర్తింపు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 2)**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జిజిహెచ్) బ్లడ్ బ్యాంక్ రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక రక్త యూనిట్లను సేకరించి, స్టేట్ ఫస్ట్ అవార్డును అందుకోవడం అభినందనీయం అని ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ %డ% సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు తెలిపారు.డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూగత ఒక సంవత్సరంలో బ్లడ్ బ్యాంక్ ద్వారా మొత్తం 11,531 రక్త యూనిట్లు సేకరించడం ద్వారా అత్యుత్తమ సేవలు అందించినందుకు రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం లభించిందని పేర్కొన్నారు. డిసెంబర్ 1న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఈ అవార్డును బ్లడ్ బ్యాంక్ తరఫున స్వీకరించినట్లు తెలిపారు.అవార్డు అందుకున్న సందర్భంలో బ్లడ్ బ్యాంక్ వైద్యులు, సిబ్బందిని అభినందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుదీర్, డాక్టర్ రసూల్, డా. కిరణ్ కుమార్, డాక్టర్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఐసిటిసి సెంటర్‌కు రాష్ట్ర ఉత్తమ సేవల అవార్డు

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు రాష్ట్రస్థాయి గౌరవం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 2)**ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని మైక్రోబయాలజీ విభాగం పరిధిలో పనిచేస్తున్న ఐసిటిసి (ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్) రాష్ట్రస్థాయి ఉత్తమ సేవల అవార్డు అందుకుంది. హెచ్ఐవి స్క్రీనింగ్ సేవలు, కౌన్సెలింగ్ నాణ్యత, డేటా మేనేజ్‌మెంట్ మరియు పేషెంట్ కేర్‌లో నిరంతర ప్రొఫెషనల్ సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేయబడింది.ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ %డ% సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐసిటీసీ సెంటర్ రాష్ట్రస్థాయి ఉత్తమ సేవల అవార్డు పొందడం మా ఆసుపత్రికి గొప్ప గౌరవం. అత్యుత్తమ నాణ్యతతో హెచ్ఐవి స్క్రీనింగ్, కౌన్సెలింగ్ మరియు రిపోర్టింగ్ వ్యవస్థలను నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న టీమ్‌కు ఈ అవార్డు నిజమైన గుర్తింపు" అని తెలిపారు.మైక్రోబయాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. రెణుకాదేవి, ప్రొఫెసర్ డా. నాగజ్యోతి, ఐసిటిసి ఇన్‌ఛార్జ్ డా. శరణ్యతో పాటు విభాగంలోని వైద్యులు, కౌన్సిలర్లు, లాబ్ టెక్నీషియన్లందరినీ సూపరింటెండెంట్ అభినందించారు.

# గిరిజన సంక్షేమ హాస్టల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

## రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప



**అనంతపురం సంక్షేమం, డిసెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం రోడ్లు భవనాల అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప అధ్యక్షతన మంగళవారం గిరిజన అధికారులతో , ప్రిన్సిపల్ హాస్టల్స్ వార్డెన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లాలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, హాస్టల్లో ఎటువంటి సమస్యలు లేకుండా గిరిజన విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. గిరిజన గురుకుల హాస్టల్లో శుభ్రంగా ఉంచుకోవాలని, రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ పి.వెంకటప్ప వార్డెన్ లకు ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీచేశారు. విద్యార్థులు పట్ల వార్డెన్లు, ప్రిన్సిపాల్స్ నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు. పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం పెరగాలని తెలిపారు. అలాగే అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలో ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దాన్ని పరిష్కరించే దిశగా పనిచేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసులు రావు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు, ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్లు, రవీంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్‌లో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వండి

## వరి పంటలు వేసుకోవద్దు - జిల్లా మంత్రులు ఎన్ఎండి. ఫరూక్, బీసీ. జనార్ధన్ రెడ్డి

## ఎస్సార్బీసీ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):** రబీ సీజన్‌లో వరి పంటలకు బదులుగా ఆరుతడి పంటలను వేసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖా మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారి అధ్యక్షతన నీటిపారుదల సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, కేసీ కెనాల్ చైర్పర్సన్ రామలింగారెడ్డి తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి ఎస్ఆర్బిసి చైర్పర్సన్ కె. రాజశేఖర్ రెడ్డి, సాగునీటి సంఘాల నాయకులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రబీ పంటలకు సాగునీరు అందించే అంశంపై సుదీర్ఘంగా చర్చించిన పిదప వరి పంటలకు బదులుగా ఆరుతడి పంటలను వేసుకోవాలని సూచించారు. కేసీ కెనాల్, ఎస్సార్బీసీ, తెలుగు గంగ ఆయకట్టుల్లో ఎంతమేరకు నీరు విడుదల చేయాలి అనే అంశంపై ఇరిగేషన్ అధికారులతో సమగ్రంగా సమీక్షించామన్నారు. ఎస్సార్బీసీ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేసీ కెనాల్ పరిధిలో తుంగభద్ర ప్రాజెక్ట్ గేట్లు కొత్తగా నిర్మించడంతో తాత్కాలిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందువల్ల 0%-120, 120-%150 కిలోమీటర్ల వరకు ఈ సీజన్‌లో నీటివిడుదల సాధ్యం కాదని ఎమ్మెల్యేలకు సూచించారు రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ఉద్దేశమని, ఏవైనా సమస్యలు తలెత్తితే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగు గంగ ఆయకట్టు పరిధిలో మార్చి చివరి వరకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. తుంగభద్ర ప్రాజెక్ట్ గేట్లు చాలా సంవత్సరాల క్రితం నిర్మించడంతో పూర్తిగా దెబ్బతిన్నాయని, ఆ కారణంగా కర్ణాటక%-%ఏపీ ప్రభుత్వాల సమన్వయంతో కొత్తగా గేట్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఏ ప్రాజెక్ట్ మరమ్మత్తుల సమయంలోనైనా కొంతకాలం ఇబ్బందులు తలెత్తడం సహజమని, ఈ పరిస్థితిని రైతు సంఘాల నాయకులు అర్థం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరింత పెద్ద సమస్యలు రాకుండా ఉండేందుకు తుంగభద్ర బోర్డు అత్యవసరంగా మరమ్మతులు చేపట్టాల్సి వచ్చిందని మంత్రి చెప్పారు. ఇలాంటి సందర్భాల్లో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై పూర్తి సహకారం అందిస్తున్నదని తెలిపారు. రివర్స్ పంపింగ్ వంటి ప్రత్యామ్నాయ పద్ధతులపై ప్రభుత్వం పరిశీలన చేస్తుందని, ఈ మేరకు ఉన్నతస్థాయిలో చర్చిస్తామని మంత్రులు పేర్కొన్నారు. రైతు ప్రయోజనం కోసం అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్నీ వినియోగిస్తామని స్పష్టం చేశారు. గతంలో రైతులకు నీటి సంఘాల సమావేశాలకు ఆహ్వానం ఇచ్చే పరిస్థితి కూడా లేకపోయినా, నేడు ప్రభుత్వమే రైతులను ఆహ్వానించి వారి సూచనలు స్వీకరిస్తున్నదని తెలిపారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న సిద్ధాంతంతో ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ




రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నదని, వారికి గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నంద్యాల జిల్లా పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో నీటిపారుదల, ఆరుతడి పంటల ప్రణాళిక ప్రకారం ఆయకట్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్ (ఎస్సార్బీసీ) ద్వారా రబీ పంటలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు విడుదల చేసే నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. తెలుగు గంగ ప్రాజెక్ట్ పరిధిలో మార్చి 31 వరకు సాగునీరు అందించే వీలున్నదని, ఇప్పటికే శ్రీశైలం మండలంలోని వెలుగోడు, బండి ఆత్మకూరు మండలాల్లో వరి సాగు ప్రారంభమైనప్పటికీ, దిగువనున్న ఆళ్లగడ్డ నియోజకవర్గానికి వరి సాగునీరు ఇవ్వడం సమస్యగా ఉన్న కారణంగా ఆరుతడి పంటలకు మాత్రమే నీరు అందిస్తున్నట్లు తెలిపారు. కేసీ కెనాల్ పరిధిలో తుంగభద్ర డ్యామ్ గేట్ల మార్పు పనుల కారణంగా 0 నుండి 150 కిలోమీటర్ల మధ్య ఉన్న 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వడం కష్టసాధ్యమైందని, ఈ విషయాన్ని ప్రజాప్రతినిధుల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అలాగే 0%-%120 కి.మీ పరిధిలోని మల్యాల, ముచ్చుమర్రిలకు రివర్స్ పంపింగ్ ద్వారా నీరు అందించే అవకాశమూ చాలా తగ్గిపోయిందని, ఈ పరిస్థితుల్లో రైతులు పంటలు వేస్తే నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులకు ముందుగానే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. 150 నుండి 305 కిలోమీటర్ల వరకూ మిగిలిన ఆయకట్టుకు అందుబాటులో ఉన్న నీటి మేరకు మార్చి 31 వరకు ఆరుతడి పంటలకు మాత్రమే నీరు అందించనున్నట్లు చెప్పారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ప్రజాప్రతినిధులు, నీటి సంఘాల నాయకులు, రైతులు సహకరించాలని ఆమె కోరారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్ భారీగా వర్షాలు పడి రిజర్వాయర్లు నిండినప్పటికీ రబీ పంటలకు నీళ్లు ఇవ్వలేకపోతున్నామన్నారు. తెలుగు గంగా, కెసి కాలువల ద్వారా స్థిరీకరించిన ఆయకట్టుకు డిస్ట్రిబ్యూటరీ సిస్టం సరిగా లేకపోవడం వల్లే మీరు ఇవ్వలేకపోతున్నట్లు తెలిపారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఈ వర్షకాలంలో మంచి వర్షపాతం నమోదవడంతో రబీ కాలానికి నీరు అందుబాటులో ఉండటం రైతుల్లో ఆనందం కలిగించిందని, అందుకుగాను చివరి ఆయకట్టు వరకు నీటివిడుదల చేయాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రస్తుతం 16 టీఎంసీలు నీరు అందుబాటులో ఉన్నాయని, అదనంగా 5 టీఎంసీలు విడుదల చేసే అవకాశం లభిస్తే చివరి ఆయకట్టు వరకు నీరు అందించవచ్చని తెలిపారు. శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ సిద్ధాపురం చెరువు ద్వారా 23 వేల ఎకరాలకు నీరు అందించేలా చర్యలు ప్రారంభించినప్పటికీ, ప్రస్తుతం కేవలం 10 వేల ఎకరాలకే నీరు చేరుతున్నదని, మిగిలిన 13 వేల ఎకరాలకు కూడా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ ఎస్సార్బీసీ వల్ల పాణ్యం మండలం, కొండజూటూరు గ్రామాల్లో పంటలు మునిగిన రైతులను ఆదుకోవడం కోసం 88 లక్షల ప్రతిపాదనలు ప్రభుత్వం పంపించామని, అలాగే తోగరచేడు గ్రామ రైతు నష్టపరిహారం కోసం 84 లక్షల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఖరీఫ్‌లో తుఫాను కారణంగా రైతులు భారీగా నష్టపోయారని, అందువల్ల ఏప్రిల్ 15 వరకు సాగునీరు ఇవ్వాలని ఆమె కోరారు. నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ కేసీ కాలువ క్రింద ఉన్న రైతులకు నీరు ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు.

# నేడు టౌన్ హాల్ లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

### నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, ఐఎంఏ నంద్యాల, లయన్స్ క్లబ్ నంద్యాల ఆధ్వర్యంలో.

### దివ్యాంగులందరూ ఈ ఉత్సవంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నాం: డాక్టర్ రవి కృష్ణ, ఎం.పీ.వి. రమణయ్య

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):** డిసెంబర్ 3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం స్థానిక ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ లో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, ఐఎంఏ నంద్యాల, లయన్స్ క్లబ్ నంద్యాల సంయుక్త సహకారంతో దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్. ఎం.డి. ఫరూక్ ను, అధికారులను ఆహ్వానించినట్టుగా జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం మంగళవారం నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలియజేశారు. గత 24 సంవత్సరాలుగా



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం కూడా దాదాపు 1,000 మంది పైగా దివ్యాంగులు హాజరవుతున్నారని, వారందరికీ నూతన వస్త్రాలు, అవసరమైన వారికి చక్రాల కుర్చీలు, మోటార్ తో పనిచేసే కుట్టు మిషన్లు, వినికిడి యంత్రాలు, చంక కర్రలు, దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు, దీర్ఘకాలిక జబ్బుల తో బాధపడుతున్న దివ్యాంగులకు నెలవారి మందులను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ దివ్యాంగుల హక్కుల చట్ట ప్రతులను ఆవిష్కరిస్తారు. ఈ ఉత్సవానికి హాజరవుతున్న దివ్యాంగులందరికీ ఓంకార క్షేత్రంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం భోజన ఏర్పాట్లు చేశారు. రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్.సి.సి. క్యాడేట్స్ దివ్యాంగులకు కార్యక్రమం నిర్వహణకు సహకరిస్తారు. ఈ ఉత్సవంలో నంద్యాల పట్టణం, పరిసర ప్రాంతాల దివ్యాంగులందరూ పాల్గొనవలసిందిగా కోరారు. ఈ పాత్రికేయ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యవర్గ సభ్యులు హనీఫ్ ఖాన్, రంగస్వామి, కార్యాలయ కార్యదర్శి మధు పాల్గొన్నారు.

# జార్జియా - భారత్ ద్వైపాక్షిక చర్చల్లో

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):** భారత్ - జార్జియా దేశాల మధ్య న్యూ ఢిల్లీలో మంగళవారం లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా నాయకత్వంలో జార్జియా ప్రతినిధి బృందంతో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. జార్జియా ప్రతినిధుల బృందానికి భారత్ తరుపున నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బృందం స్వాగతం పలికారు. జార్జియా షల్వా



పాపువాష్విలి పార్లమెంటు ఛైర్మన్, ఆయన ప్రతినిధి బృందం భారతదేశానికి వచ్చారు. రెండు దేశాలకు సంబంధించిన ద్వైపాక్షిక చర్చలలో కూడా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. చర్చల అనంతరం భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జార్జియా ప్రతినిధులతో కలిసి లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా, భారత ప్రతినిధులు, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలు కూడా భోజనానికి హాజరయ్యారు. ఈ ద్వైపాక్షిక చర్చలు భారత్, జార్జియా దేశాల సంబంధం భలోపేతం, ఉమ్మడి ప్రజాస్వామ్యం, విలువలు, సమీప భవిష్యత్ లో భారత్ - జార్జియా దేశాల పార్లమెంటరీ స్నేహ సమూహాన్ని ఏర్పాటుకు, విస్తరిస్తున్న పార్లమెంటరీ భలోపేతకు ఈ ద్వైపాక్షిక చర్చలు దోహదపడుతాయన్న నమ్మకాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు

# డిసెంబర్ 5న జరిగే మెగా పిటియం ను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 2,(రిపబ్లిక్ న్యూస్)** :జిల్లాలో డిసెంబర్ 5వ తేదీన జరిగే మెగా తల్లిదండ్రులు%-%ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పిటియం)ను అధికారులందరూ సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కలెక్టరేట్లోని తమ ఛాంబర్ నుంచి మెగాపిటిఎంపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... డిసెంబర్ 5వ తేదీన అన్ని ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలో మెగా పిటీఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రైవేట్ పాఠశాలలు ప్రైవేట్ కళాశాలలో నిర్వహించడం లేదన్నారు. మెగా పేటీఎం కు ఎక్కువగా తల్లులు వస్తున్నారని ఈ కార్యక్రమానికి విద్యార్థి యొక్కఇంట్లో ఉన్న వారందరినీ రమ్మని చెప్పి ఇన్విటేషన్ ఇవ్వాలన్నారు. ఎంఈఓ లు ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులకు ఇన్విటేషన్ వెళ్లిందా లేదా అని చూసుకోవాలన్నారు. ప్రతి మండల ప్రత్యేక అధికారి, ఆర్డిఓ, డి ఎల్ డి వో, తప్పకుండా ఏదో ఒక పాఠశాలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ఎవరు ఏ స్కూల్ కి వెళ్తున్నారు అనేది ముందుగానే గుర్తించాలన్నారు. ఒకరు వెళ్లిన స్కూలుకు ఇంకొకరు వెళ్లడానికి వీలు లేదన్నారు. కలెక్టర్ గారు వెళ్ళిన స్కూల్ కి జాయింట్ కలెక్టర్ గాని, తాసిల్దార్ గాని తదితర అధికారులు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఒక్క




జిల్లా అధికారి కూడా ఏదో ఒక పాఠశాలలో తప్పకుండా అటెండ్ కావాల్సి ఉంటుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎవరెవరు ఏ పాఠశాలకు, కళాశాలకు వెళు తున్నారో ముందుగానే గుర్తించి వారికి తగు సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకుల ఫోటోలు ఉండకూడదన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి ఫోటో లు కూడా ఉండరాదన్నారు. ఈ కార్యక్రమం పాఠశాలలు, కళాశాలలో పార్టీలకు అతీతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వాగతం ఫోటోస్ కూడా ఉండటానికి వీలు లేదన్నారు. విద్యాశాఖ నుంచి వచ్చిన బ్యాక్ డ్రాప్ మాత్రమే ఉండాలన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు షెడ్యూల్ ఉంటుందన్నారు. లాస్ట్ షెడ్యూల్లో పేరెంట్స్ కి ఆటల పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదట క్లాస్ రూమ్ ఇంట్రడక్షన్ విద్యార్థి ఎలా చదువుతున్నాడు అన్నది ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరిస్తారన్నారు. తరువాత ప్రభుత్వం అందజేసిన స్పోర్ట్స్ కిడ్స్, లాజికల్ లర్నింగ్స్, ల్యాబ్ ఎక్విప్మెంట్స్, లైబ్రరీ ఎక్విప్మెంట్స్, ఇవన్నీ కూడా తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. ఇవి అయిపోయిన తర్వాత సమావేశం ప్రారంభించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు తల్లిదండ్రులు కూడా మాట్లాడడం జరుగుతుందన్నారు. అనంతరం గతంలో చేసిన విధంగా డ్రగ్స్ కు దూరంగా ఉండటం, వంటి మంచి కార్యక్రమాలతో సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. తర్వాత మధ్యాహ్న భోజన పథకం ప్రతి ఒక్కరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో ఆరోజు మధ్యాహ్న భోజనం 50 మందికి ఎక్కువగా చేయాల్సి ఉంటుందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఎవరికి భోజనం సమస్య రాకుండా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో అన్నం, ఆకుకూర పప్పు, గుడ్డు, చిక్కి ఇవి మాత్రమే ఉండాలన్నారు. ఈ నాలుగు ఐటమ్స్ రుచికరంగా చేయాలన్నారు. సమావేశం అనంతరం హెచ్‌పిసి ను విద్యార్థులకు అందజేస్తారన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు తల్లిదండ్రుల సమక్షంలో ఇచ్చేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి పాఠశాలలో తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టి కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డిపిఓ పారిశుద్ధం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత పాఠశాల మొత్తం క్లీన్ చేసిన తర్వాతనే ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్, ప్రతి ఒక్కరు బయటికి రావాల్సి ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు.

# పీఎంఏవై-2.0'తో గృహయోగం....

### నంద్యాల పట్టణం 6 వార్డులో లో సర్వే నిర్వహిస్తున్న గృహ నిర్మాణ శాఖ అధికారులు.

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 2,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణంలోని 6 వార్డు జగజ్జనని నగర్ లో గృహ నిర్మాణాల పరిశీలించిన నంద్యాల జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులు స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న వారికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై- 2.0) పథకం ద్వారా ప్రభుత్వం గృహాలు మంజూరు చేయనుంది అని నంద్యాల గృహ నిర్మాణ శాఖ పీడి ఐ శ్రీహరి గోపాల్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై-2.0) పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఆర్థిక చేయూతను అందించి గృహయోగం కల్పించేందుకు చర్యలు చేపట్టింది ఇప్పటికే జిల్లాలోని అర్బన్, గ్రామీణ మండలాల్లో అర్హుల గుర్తింపునకు ప్రత్యేక యాప్ ద్వారా సర్వే చేట్టింది. ఇందులో సొంత ఖాళీ స్థలం ఉండి గృహనిర్మాణానికి ఆసక్తి చూపే కుటుంబాలకు చెందిన వారిని అర్హులుగా నమోదు చేశారు. వీరిలో పీఎంఏవై-2.0 (అర్బన్) పథకం కింద ఇళ్ల మంజూరుకు చేసేందుకు పీఎంఏవై-2.0 (గ్రామీణ్) కింద అర్హులైన కుటుంబాలను గుర్తించగా విడతలవారీగా వీరికి ప్రభుత్వం గృహాలు మంజూరు చేస్తుందని అన్నారు అలాగే సర్వేలో గుర్తించిన అర్హులకు సంబంధించిన ఆదాయ, కుల ధ్రువపత్రాలతోపాటు. ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్(ఎల్పీసీ)ను పీఎంఏవై-2.0 పోర్టల్లో నమోదు చేస్తున్నారు. ఇలా నమోదైన వారికి గృహాల మంజూరుకు కేంద్రస్థాయిలో పర్యవేక్షణ కమిటీ సమీక్షిస్తుంది. లబ్ధిదారులకు గృహ నిర్మాణాల నిమిత్తం నిధుల కోసం డీపీఆర్ తయారు సంబంధించిన ఆదాయి, కుల ధ్రువపత్రాలతోపాటుల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్(ఎల్పీసీ)ను పీఎంఏవై-2.0 పోర్టల్ లో నమోదు చేస్తున్నారు. ఇలా నమోదైన వారికి గృహాల మంజూరుకు కేంద్రస్థాయిలో పర్యవేక్షణ కమిటీ పరిశీలించి లబ్ధిదారులకు గృహ నిర్మాణాల నిమిత్తం నిధుల కోసం డీపీఆర్ తయారు చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని. ఈ పథకంలో సొంత స్థలంలో గృహనిర్మాణం కోసం ఒక్కొక్క లబ్ధిదారునికి రూ. 2.50 లక్షలు చొప్పున ప్రభుత్వం మంజూరు చేయనుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పీడి ఐ శ్రీహరి గోపాల్ , డి ఈ పి విజయ్ బాబు, ఏఈ విష్ణువర్ధన్ రెడ్డి, అమినిటీ షాను, వర్క్ ఇన్స్పెక్టర్ సికిందర్, శోభారాణి, జయంతి బాబు, తదితరులు అధికారులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సాయిబాన్ పేట్ గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వార్డు మెంబర్లు నామినేషన్




**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 2( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ మండలం సాయిబాన్ పెట్ గ్రామం బి ఆర్ఎస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా నాగిరెడ్డి వార్డు సభ్యులుగా 1బద్రి సుశీల2 పుట్టి ప్రభాకర్ 3 తలారి శాంతి4 ముక్కన్నగారి ప్రభాకర్5 జోగు శశిధర్ 6 బేగరి రాణి7 సంగన్న గారి భాస్కర్ 8 ముక్కన్నగారి సురేఖ నామినేషన్ దాఖలు చేసి ఇప్పటికే సర్పంచి అభ్యర్థిగా నామినేషన్ వేసిన నాగిరెడ్డి గ్రామంలో మంచి చెడులు బాగోగులు ఇదివరకే సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామంలో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకొని ఎవరికైనా ఇబ్బందులు ఉంటే వెంటనే స్పందించే నాయకుడిగా గ్రామంలో పేరు ఉన్న వ్యక్తి గ్రామ ప్రజలకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాను గ్రామ ప్రజలను అందరిని మనసులో పెట్టుకొని ఇంకా ఎంతో అభివృద్ధి చేయడానికి స్థానిక సంస్థ ఎన్నికల్లో నాకు నా వార్డు సభ్యులకు అవకాశం కల్పించి మంచి మనసుతో ఆశీర్వదించి మాకు అవకాశం ఇస్తారని ఆశిస్తూ గ్రామ ప్రజలను కోరుకుంటున్నాం

# రేపటి నుండి మూడవ విడత నామినేషన్ ప్రక్రియ

**నర్సాపూర్, చిలిపిచేడ్, కౌడిపల్లి, కొల్చారం, శివంపేట్, వెల్దుర్తి, మాసాయిపేట్, మండలాల్లో నామినేషన్ స్వీకరణ కి ఏర్పాట్లు పూర్తి**

**ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2 ( రిపబ్లిక్ న్యూస్)**
సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. రేపటినుండి జరగబోవు మూడో విడత నామినేషన్ ప్రక్రియ లో భాగంగా కొల్చారం ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు.
ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు..07 మండలాలకు సంబంధించిన 183 గ్రామపంచాయతీలు, 1528 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియ కి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉన్నారన్నారు5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని,నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని,ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే




వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని.. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు

నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసాచారి, ఎంపీడీవో , రిటర్నింగ్ అధికారులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా పేట గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లేశం నామినేషన్

**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 2( రిపబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో భాగంగా ఆదివారం నుంచి రెండో విడత ప్రక్రియ ప్రారంభం అయింది. ముందుగానే క్లస్టర్ వారిగా నోటిఫికేషన్ విడుదల చేసిన ఓటర్ జాబితా.. అనంతరం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ మొదలైంది. ఈ ప్రక్రియ మూడు రోజులపాటు కొనసాగునుంది. ఆందోల్ మండలం సాయిబాన్ పేట్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మల్లేశంనామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు స్థానాలకు సంబంధించి వార్డ్ బరి లో నిలిచే అభ్యర్థులు సైతం వారి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. ఈ పత్రాలు సమర్పించిన వారితో పాటు పలువురు నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.



# చెర్ల కొండాపూర్ ఏడో వార్డులో బాదనేని రాధా రాజిరెడ్డి ఏకగ్రీవం

**రాయికల్ పట్టణం డిసెంబర్ 02, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చేర్ల కొండాపూర్ గ్రామంలో ఏడో వార్డుకు ఒక నామినేషన్ మాత్రమే బాధని వేణి రాధా రాజిరెడ్డి ఒక్కరు మాత్రమే నామినేషన్ వేశారు ఎవరు వేయలేదు అది ఏకగ్రీవంగా ప్రకటించవచ్చు అధికారులు గ్రామంలో మొత్తం 8 వార్డులు ఉండగా అందులో రెండు లేక మూడు వార్డులలో ఏకగ్రీవం కావచ్చు అందులో ఏడవ వార్డు నామినేషన్ వేసిన బాదనవేని రాధా రాజా రెడ్డిని అధికారులు ఏకగ్రీవంగా ప్రకటించవచ్చు ఆమె ఏకగ్రీవం కావడ పట్ల పలువురు గ్రామస్తులు ఆ రాధను అభినందించారు



# ఇటిక్యాల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ బరిలో వేల్పుల హరీష్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 02, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో మంగళవారం రోజున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వేల్పుల హరీష్ నామినేషన్ దాఖలు చేశారు వేల్పుల హరీష్ వెంబడి అధిక సంఖ్యలో మహిళాలు పురుషులు ఊరేగింపుగా వచ్చి నామినేషన్ వేసరు

# రాయికల్ మండలగ్రామ పంచయతిల ఎన్నికల నామినేషన్ల స్వీకారణ

**పోటీలో ఉండేవారికి “”సమస్యల తంట””**

**ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు -గిర్దవారి దాసరి పద్మయ్య**

**రాయికల్ పట్టణం డిసెంబర్ 02, ( రిపబ్లిక్ న్యూస్)**
సమస్యలతో మొదలవుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి వాడనుండి సర్పంచ్ వరకు గ్రామాల్లో జరగడం దానికి ఎదురుచూస్తున్న నాయకుల ఎన్నికల జాతరలో అలజడికి ప్రతి వీధిలో సమస్యల కొరకై ప్రజలు వార్డు నెంబర్తో సహా సర్పంచ్ గా పోటీ చేస్తున్న నాయకులను ప్రశ్నించేందుకు ప్రజలు సన్నాద్ధమవుతున్నారు ప్రతి గ్రామంలో నీటి సమస్య మురికి కాలువలు సిసి రోడ్లు మరుగుదొడ్లు పారిశుద్ధలోపం పాఠశాలలా లో విద్యర్థులా కోరుత గ్రామాలకు రాత్రి పూట బస్సులు కొత్త పేట్ మూటపెల్లి రామాజీ పేట్ భూపతి పూర్ రాత్రి బస్సులా గుర్చి, గత కొన్ని ఏళ్ల నుండి పెన్షన్ రావడం లేదు పెన్షన్ గురించి ఎదురు చూసేవాళ్ళు ఎక్కువుతున్నారుపోటీ చేసె అభ్యర్థులను ప్రశ్నించే%శీ%దుకు ప్రజలు సిద్ధంగా వున్నారు గతంలో సర్పంచ్ గా వున్నాకొంతమంది ప్రజల దగ్గర పెనాసన్ కొరకు 10000 లంచం తీసుకోని ఇంతవరకు పెన్సన్ ఇప్పించలేదు ఆలా సమస్యలా” వెల్లువ “పోటీ చేస అభ్యర్థులు ఈరోజు నుండి నామినేషన్ స్వీకరించడానికి రాయికల్ మండలంలో పది క్లస్టర్ గ్రామాలు ఏర్పాటు చేశారు అందులో 32 మంది సర్పంచ్లు 276 మంది వార్డ్ మెంబర్లు పోటీ చేయడానికి నామినేషన్లు స్వీకరించడానికి 10 క్లస్టర్ గ్రామాపంచాయతిలలో అధికారులు సిద్ధంగా ఉన్నారని ఎవరైనా పోటీ చేసేవారు నిర్భయంగా పోటీ




చేయవచ్చునని రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి%శీ%గి చిరంజీవి అన్నారు సమస్యలు లేని గ్రామం అంటూ లేదని ప్రజాప్రతినిధులుగా గెలిచినవారు గ్రామ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని అధికారులకు ప్రజలకు మధ్యలో వారాదిగా వుండే వారు సర్పంచ్లు ప్రజాప్రతినిధులుగా సర్పంచ్ ప్రజలు మాత్రం గ్రామాలలో అభివృద్ధి కాంక్షించే వారిని ఎన్నుకోవాలని పలువురు విద్యావేత్తలు కోరుతున్నారు
32 గ్రామాలకు 276 వార్డు మెంబర్లగా పది క్లస్టర్ గ్రామ పంచాయతీల వద్ద నామినేషన్ల పక్కనే ప్రక్రియ నిన్నటి నుండి మొదలైంది నిన్న మొదటి రోజు 32 గ్రామాలకు 39 సర్పంచులుగా నామినేషన్లు వేశారు వార్డు మెంబర్లు రెండోది 276 కుగాను 45 మంది నామినేషన్ వేశారు అలాగే రెండో రోజు సర్పంచులుగా 67 మంది వార్డ్ మెంబర్లు 212 మంది నామినేషన్ వేశారు మొత్తము 106 మంది సర్పంచులుగా 257 మంది వార్డ్ మెంబర్లుగా నామినేషన్ వేశారు

మొత్తం మండలంలో ఓటర్ల సంఖ్య 39వేల 412 ఉండగా మహిళలు 20855 మహిళలు ఉండగా పురుషుడు 18554 ఓట్లు ఉన్నాయని రాయికల్ మండల అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి తెలిపారు నామినేషన్లు రేపటికి డిసెంబర్ 2 స్క్రూటీ 3వ తేదీన ఉండునాని 4వ తేదీనా అభియోగాలు చేయవచ్చని తప్పుగా వున్నా వారిని వారి అభ్యర్థులను తీసివేసి ఫైనల్ లిస్ట్ పెడతామని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి తెలిపారు ఆరో తేదీ న 3గంటలకు నామినేషన్లను ఉపసంహరణ చేసుకోవచ్చని అని నామినేషన్ వేసే గ్రామపంచాయతీల వద్ద పోలీసులు పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు అని చిరంజీవి తెకలిపారు
రాయికల్ మండల గ్రామ సర్పంచ్ ఎన్నికల లో భాగంగా ఎవరైనా 50 వేలు రూపాయలు కన్నా ఎక్కువ తీసుకొని పోతే తగిన కారణాలు చూపించకుంటే అట్టి రూపాయలు జప్తు చేపడతాయి అని ఫ్లయింగ్ స్కాడ్ టీం గిరద వార్ దాసరి పద్మయ్య తెలిపారు

# రాయికల్ ఆటో యూనియన్ మూడో అడ్డా స్టికర్ ను ప్రారంభించిన రాయికల్ ఎస్సై సుధీర్ రావు



**రాయికల్ పట్టణం డిసెంబర్ 02, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఆటో సంక్షేమ సంఘం అడ్డ మూడు సమక్షంలో రాయికల్ పోలీస్ అడ్డ మూడు స్టిక్కర్ ఆవిష్కరణ ఎస్సై సుధీర్ రావు సమక్షంలో ఆవిష్కరణ చేశారు రాయికల్ మండల అధ్యక్షులు సామల ప్రసాద్ మా అడ్డ మూడు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు ఎస్ఐ సుధీర్ రావు మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ మద్యం సేవించవద్దు మరియు అందరు డ్రెస్ కోడ్ పాటించాలి కలిసిమెలిసి అందరూ ఐక్యతగా నడుపుకోవాలి అని అన్నారు కొంత మంది డ్రైవర్లకు లైసెన్సులు లేవు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి రాయికల్ లో ప్రతి డ్రైవర్ కు లైసెన్స్ ఇప్పించే కార్యక్రమం చేస్తానని మాట్లాడారు ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ నరేష్, కల్లెడ లింగం, ఎండి జమీల్, ఎస్.కె మోసిన్ , ఎండి సల్లు, ముస్తాక్, కిషోర్, ముజ్జు, అబు, నరసయ్య, మున్వర్, కళ్ళెడ రవి, దయాకర్, అంజయ్య, పెద్దలు, శ్రీనివాస్, ప్రభాకర్, సలీం, లింగం, రాజన్న, మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# రాయికల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేకుర్తి వారిచే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

**-రాయికల్స్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రంజిత్**




**రాయికల్ పట్టణం డిసెంబర్ 02, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు లైన్స్ క్లబ్ రాయికల్ వారి ఆధ్వర్యంలో లైన్స్ కంటి హాస్పిటల్ రేకుర్తి కరీంనగర్ డాక్టర్ల బృందంచే ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది డిసెంబర్ 4న ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ నేత్ర శిబిరం ఉంటుంది అని రాయికల్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రంజిత్ తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసుకోవచ్చు ఆపరేషన్లు లేనివారికి ఇక్కడనే మందులు ఇచ్చి ఆపరేషన్లు అవసరం ఉన్నవారిని నేరుగా రేకుర్తి కంటి హాస్పిటల్ లో ఆపరేషన్ చేసి తిరిగి ఇంటికి పంపుతారు ఎవరికైనా కంటిచూపు సరిగా లేనట్టు అయితే మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చి చూపించుకోవచ్చని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి రంజిత్ అధ్యక్షుడు బోడగాము అంజిరెడ్డి సెక్రటరీ బెక్కం తిరుపతి క్యాషియర్ కలరు

# ఇటిక్యాల మోడల్ స్కూల్ మ్యాత్స్ టేబుల్స్ రైటింగ్ కాంపిటీషన్ విద్యార్థులకు బహుమతులు




**రాయికల్ పట్టణం, నవంబర్ 02, ( రిపబ్లిక్ న్యూస్)**పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ఇటిక్యాల పాఠశాల నందు మ్యాథ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 6క్లాస్, 7క్లాస్ వారికీ టేబుల్స్ రైటింగ్ కాంపిటేషన్ అలాగే 8టూ ఇంటర్మీడియట్ క్లాస్సేస్ వాళ్లకు మ్యాత్స్ ఫార్ములాస్ కాంపిటిషన్ నిర్వహించడం జరిగింది ఈ పోటీలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది ప్రిన్సిపాల్ పూధారి నర్సయ్య మాట్లాడుతూ ఈ పోటీలు చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగిందని విద్యార్థులకు గణితం మీద జిజ్ఞాస ఆసక్తి కలగడానికి దోహదపడుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు రాంబాబు,శ్రీధర్, నరేష్లు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



# కొండగట్టు దగ్గర దొంగలమర్రి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**-నగదు మద్యం ఉచితాలతో ఓటర్లా ను మభ్యపెడితే అభ్యర్థులపై కేసు నమోదు చేస్తాం ఎస్పీ అశోక్ కుమార్**




**రాయికల్ పట్టణం డిసెంబర్ 02, ( రిపబ్లిక్ న్యూస్)**స్థానిక సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా బార్డర్ వద్ద ఏర్పాటు చేసిన దొంగల మర్రి చెక్‌పోస్ట్ ను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారుఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తునామని నగదు మద్యం ఉచిత పంపిణీలు ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున పోలీసులు అన్ని శాఖల సమన్వయంతో ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్‌ను కఠినంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు“ఓటర్లను ప్రలోభ పెట్టే ఏ చర్యలకు కూడా ఎవరూ పాల్పడవద్దు అని ఎన్నికలకు సంబంధించి అక్రమంగా నగదు మద్యం లేదా వస్తువులు తరలిస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో డబ్బులు తీసుకెళ్తే సీజ్ చేయడం జరుగుతుందని అత్యవసర అవసరాలకు నగదు తీసుకెళ్తే తగిన “బిల్లులు పత్రాలు వెంట ఉంచుకోవాలి” అని ఎస్పీ సూచించారుచెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పకడ్బందీగా తనిఖీ చేయాలని అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు ఎస్పీ వెంట మల్యాల సీఐ నీలం రవి, ఎస్ఐ సందీప్ మరియు చెక్‌పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

రిపబ్లిక్



# స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## - అధికారులను ఆదేశించిన కలెక్టర్ సత్యప్రసాద్

**-7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత నామినేషన్ల స్వీకరణ నేటితో ముగింపు -నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**










**రాయికల్ పట్టణం డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)**
గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లాలో 144 గ్రామాలు, 1276 వార్డులకు రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 2 తో ముగియనున్న నేపథ్యంలో రాయికల్ మండలం వడ్డె లింగపూర్, కొత్తపేట మరియు అల్లీపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లోని నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు
ఇప్పటి వరకు వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి అలాగే నామినేషన్ల పత్రాలు ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారుఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు
దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు నామినేషన్ స్వీకరణ రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు
నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు
హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు
ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు
ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారుఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు
నవంబర్ 30 నుంచి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు డిసెంబర్ 3 వ తేదీన వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు డిసెంబర్ 6 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు.
రెండవ విడతలో 7 మండలాల్లోని 144 గ్రామాలు, 1276వార్డుల్లో డిసెంబర్ 14 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు
ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎమ్మార్వో నాగార్జున, ఎంపీడీవో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి చిరంజీవి గిరిదా వార్లు దాసరి పద్మవయ్య బద్ది దేవదాస్ మండల పంచాయతీ అధికారి సుస్మిత మేడం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అరచాకలు

**బిఆర్ఎస్ నాయకుల పై బెదిరింపులు, దాడులు**

**తాండూరు ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు దమ్మున్న నాయకులు భయపడరు**

**కాంగ్రెస్ నేతల బెదిరింపులకు బుద్ధి చెప్తాం.**

**మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.**




**తాండూరు డిసెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)**
కాంగ్రెస్ నేతల బెదిరింపులకు బిఆర్ఎస్ నాయకులు ప్రజలు భయపడరని తాండూరు వాసులు దమ్మున్న వాళ్లని, కాంగ్రెస్ నాయకుల అరాచకాలకు బుద్ధి చెప్పడం ఖాయమని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డారు. మంగళవారం తాండూర్ పట్టణంలోని పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా
మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గతంలో లేని విధంగా కనీ విని ఎరుగని రీతిలో కాంగ్రెస్ నాయకుల అరాచకాలు చేస్తున్నారని విమర్శలు చేశారు.గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను కాంగ్రెస్ నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఏకగ్రీవ సర్పంచులను బలవంతంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారనీ అన్నారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సర్పంచుల అభ్యర్థులను గుర్తించలేకపోతున్నారనీ అన్నారు.భయభ్రాంతులకు గురి చేస్తే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తిరుమలాపూర్ కి వెళ్లక తప్పదు అని అన్నారు.
బీసీలను నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ట్రూ కాలర్ శివ అనే వ్యక్తి తో భయభ్రాంతులకు గురి చేస్తున్నారనీ ఆరోపించారు.ఈ క్రమంలో కొత్లాపూర్ గ్రామానికి చెందిన రాములు అనే బిఆర్ఎస్ నాయకుని కాంగ్రెస్ నాయకులు భయభ్రాంతులకు గురి చేసి అతని పై దాడి చేశారునీ అన్నారు. ఈ దాడి పై కొడంగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా నమోదు చేసామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసే అభ్యర్థుల పై దాడులు భయభ్రాంతులు చేస్తే ఊరుకునేది లేదనీ హెచ్చరించారు.గతంలో లేనివిధంగా తాండూరులో అనేక కక్షలు పెరిగాయనీ అన్నారు. అభివృద్ధి కావాలంటే బిఐఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నరుకుల నరేందర్ గౌడ్, తాండూరు మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి. యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బసీరాబాద్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, పెద్దేముల్ మండల అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, నాయకులు మల్లారెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.

# నందయ్యకు డీసీసీ అధ్యక్ష నియామక పత్రాన్ని అందజేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

### -హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అజారుద్దీన్

### -తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్





**రాయికల్ పట్టణం డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)**
హైద్రాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో మంగళవారం టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం జరుగగా జగిత్యాల జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య పాల్గొన్నారు. ఈ మేరకు జగిత్యాల డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన గాజంగి నందయ్యకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రాన్ని అందించారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, సీ ఎం లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల అధ్యక్షులు కృషి చేయాలని మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు తొందర్లోనే పూర్తిస్థాయిలో నియమించాలని రాబోవు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా డిసిసి అధ్యక్షులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

# శబరిమలకు వెళ్లే భక్తులకు ప్రత్యేక రైళ్లు




హైదరాబాద్,డిసెంబర్ 2: శబరిమల వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్. ఇప్పటికే 60 ప్రత్యేక సర్వీసులు నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే అధికారులు.. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తాజాగా మరో 10 ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించారు. ఈ ప్రత్యేక రైలు సర్వీసులు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల మీదుగా శబరిమలకు నడపనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 13 నుంచి 31 మధ్య వివిధ తేదీల్లో ఈ రైళ్లు సర్వీసులందించనున్నాయి. ఈ రైళ్లు ఏయే తేదీల్లో ఎక్కడి నుంచి రాకపోకలు సాగిస్తాయనే వివరాలను వెల్లడించింది. దక్షిణ మధ్య రైల్వే నుంచి నడవనున్న సిర్పూర్ కాగజ్ నగర్ –కొల్లం జంక్షన్ (రైలు నం. 07117), చర్లపల్లి –కొల్లం జంక్షన్ (07119), చర్లపల్లి –కొల్లం జంక్షన్ (07121), హుజూర్ సాహిబ్ నాందేడ్ – కొల్లం (07123) రైళ్లకు బుధవారం (డిసెంబర్ 3) నుంచే టికెట్ల బుకింగ్ ప్రారంభం కానుంది. ఈ నాలుగు రైళ్లకు ఉదయం 8గంటల నుంచి టికెట్లు బుక్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

## శ్రీశైలం టోల్‌గేట్ వద్ద రివాల్వర్ స్వాధీనం



**నంద్యాల,డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)**శ్రీశైలం టోల్‌గేట్ వద్ద రివాల్వర్ కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టగా.. ఓ వ్యక్తి నుంచి 9 ఎంఎం పిస్టల్ ఒకటి బయటపడింది. దీంతో సదరు తుపాకీని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. విచారణ చేపట్టారు. కాగా.. రివాల్వర్ తీసుకువచ్చిన వ్యక్తిని మధ్యప్రదేశ్ వాసిగా శ్రీశైలం ఆలయ అధికారులు గుర్తించారు. ఆ రాష్ట్రానికి చెందిన సైబర్ క్రైమ్ ఎస్ఐఅని ఆయన పోలీసులకు చెప్పుకున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై విచారణలో భాగంగా.. సదరు వ్యక్తి నుంచి రివాల్వర్ సహా ఐడెంటిటీ కార్డును స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టినట్టు శ్రీశైలం సీఐ ప్రసాదరావు పేర్కొన్నారు.

-----------

## రౌడీషీటర్ సలీంపై విచక్షణారహితంగా దాడి

**గుంటూరు,డిసెంబర్ 2:** గుంటూరు జిల్లా పొన్నూరులో రెండు వర్గాల మధ్య ఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణల్లో ఓ యువకుడికి గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. పొన్నూరు పట్టణంలోని 5వ వార్డులో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో రౌడీ షీటర్ సలీం అనే యువకుడిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స కోసం క్షతగాత్రుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై అర్బన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

----

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నరసాపురం,డిసెంబర్ 2:**నరసాపురం జాతీయ రహదారిపై మంగళవారం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం .. నరసాపురం థామస్ బ్రిడ్జి వద్ద హైవే పై రోడ్డు దాటుతున్న గోపాలకృష్ణ (55) ను బైక్ ఢీకొట్టింది. అటుగా వెళ్తున్న నరసాపురం రూరల్ ఎస్సై టి. వెంకట సురేష్ క్షతగాత్రుడును పోలీస్ జీప్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరీక్షించిన వైద్యులు నామాని గోపాలకృష్ణ (55) మృతి చెందినట్లు నిర్ధారించారు.

## యెడ్యూరప్పపై ఫోక్సో విచారణపై స్టే

**బెంగళూరు,డిసెంబర్ 2:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడియూరప్పపై పోక్సో విచారణపై సుప్రీంకోర్టు మంగళవారం స్టే విధించింది. విచారణ ప్రక్రియను నిలిపివేయడంతో పాటు, యడియూరప్పపై ఉన్న కేసును రాష్ట్ర హైకోర్టుకు తిరిగి ఎందుకు బదిలీ చేయకూడదో తెలియజేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం కర్ణాటక సిఐడికి నోటీసులు జారీ చేసింది.కేవలం అస్పష్టమైన, సాంకేతిక కారణాలతో ఈ అంశం యోగ్యతను పరిశీలించలేమని పేర్కొంటూ .. నవంబర్ 13న తమ క్లయింట్‌పై కేసును కొట్టివేయడానికి హైకోర్టు నిరాకరించిందని యడియూరప్ప తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ్ లూత్రా, సిద్దార్థ్ దేవ్‌లు వాదనలు వినిపించారు. గతేడాది ఫిబ్రవరిలో బెంగళూరులోని తన నివాసంలో జరిగిన బిజెపి సమావేశంలో తనపై, తన 17ఏళ్ల కుమార్తెపై యడియూరప్ప లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలి తల్లి కేసు పోలీసులకు తెలిపారు. 2024 మార్చి 14న సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసి, సిఐడికి బదిలీ చేశారు. సిఐడి పోక్సో కింద ఎఫ్ఐఆర్‌ను తిరిగి నమోదు చేసి, చార్జిషీట్ దాఖలు చేసింది.

## హరీష్ రావు కంట్రోల్‌లో రాష్ట్ర బిజెపి

### కీలు బొమ్మల్లా రామచందర్ రావు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి

### టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్ 2:)**:హరీష్ రావు కంట్రోల్‌లో రాష్ట్ర బిజెపి నడుస్తోందని, తెలంగాణ రాజకీయాల్లో త్వరలో సంచలనం జరగబోతుందని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు చేతిలోకి తెలంగాణ బీజేపీ రిమోట్ కంట్రోల్ వెళ్లిపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు చేతిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేఎల్పీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కీలు బొమ్మల్లా మారిపోయారని అన్నారు. ఇక నుంచి హరీష్ కార్యక్రమాలను కేటీఆర్ కంటే ఎక్కువగా ప్రచారం వచ్చే విధంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణాళిక చేస్తోందని చెందారు. తెలంగాణ రాజకీయాల్లో ఇద్దరు కీలక నేతలు.. హరీష్ రావు, ఈటల రాజేందర్ వ్యూహంలో ఇప్పుడు బీజేపీ చిక్కిందని అన్నారు. ప్రస్తుతం సామ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హీట్ పెంచింది. మరోసారి హరీష్ రావు బీజేపీ తీర్థం పుచ్చుకుంటారనే వార్తలకు ఆద్యం పోసినట్టయింది. హరీష్ రావు బీజేపీలో చేరుతారంటూ వస్తున్న వార్తలు కొత్తేమి కాదు. గతంలో కూడా హరీష్ గులాబీ గూటి నుంచి ఎగిరిపోయి కాషాయ జెండా కప్పుకుంటున్నారని అనేక వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై హరీష్ రావు పలుమార్లు స్పందించారు. ఆ వార్తలను ఖండించారు. తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని క్లారిటీ ఇచ్చారు. అయితే ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయబడ్డ ఎమ్మెల్సీ కవిత హరీష్ రావుపై సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. హరీష్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్, కేటీఆర్ లకు కవిత సూచనలు చేశారు. కాగా కవిత కూడా హరీష్ రావు బీజేపీ నేతలతో టచ్ లో ఉన్నారని పరోక్షంగా హింట్ ఇచ్చిన విషయం తెలిసిందే. మరి త్వరలో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిమాణాలు జరుగుతాయని సామ రామ్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ నిజమవుతుందా? లేదా? అనేది వేచి చూడాలి.

# పార్లమెంటులో విపక్షం రచ్చ రాజకీయం

అమరావతి,డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఊహించినట్లుగానే వాయిదాలతో మొదలయ్యాయి గతానికి భిన్నాంగా సమావేశాలు ప్రారంభం కాలేదు. గతంలోనూ ఇలాగే వాయిదాల మీద వాయిదాలు పడుతూ..మధ్యమధ్యలో ప్రభుత్వం తనకు కావాల్సిన ఎజెండాను పూర్తి కానిచ్చుకుని, నిరవధికంగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇదే తంతు గత కొన్నేళ్లుగా చూస్తున్నాం. గొడవ చేయడం, తాము పట్టిన అంశంపైనే చర్చించాలని విపక్షం పట్టుబట్టడం..ప్రభుత్వం ససేమిరా అనడం..వాయిదా పడడం కూడా గత సమావేశాల్లో చూశాం. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగా ఏమీ జరగడం లేదు. విపక్షాలు ఇదే పెద్ద విజయంగా భావిస్తున్నాయి. కోరుకున్న అంశంపై ఎలా చర్చించాలో తెలియని వారంతా పార్లమెంటులో ఎంపిలుగా ఉన్నారు. ఏ రూల్ కింద కోరితే చర్చకు వస్తుందో అందరికీ తెలుసు. కానీ రూల్ బ్రేక్ చేసి, పట్టుబట్టి చర్చించాలని కోరుకోవడం దుర్మార్గం. పార్లమెంటులో ప్రజల సమస్యలపై చర్చించడం ద్వారా ప్రతిపక్షం ప్రధాన బాధ్యతను తీసుకోవాలి. కానీ గత దశాబ్దకాలంగా అలాంటి సంప్రదాయం తుంగలో తొక్కారు. గొడవ చేయడం విపక్షం వంతయితే..వాయిదా వేయడం ప్రభుత్వం విధానంగా మారింది. ఈ క్రమంలో సోమవారం ప్రారంభమైప పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే వాయిదాతో మొదలయ్యాయి. పార్లమెంటు కార్యకలాపాలను శాంతియుతంగా ముందుకు తీసుకెళ్లకుండా మొండిగా వ్యవహరించడంలో ఇరుపక్షాలు తమవంతు పాత్రను సమర్థంగా నిర్వహించాయి. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై అత్యవసర చర్చ జరపాలని, ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం, దానిని తిరస్కరించడం ద్వారా విలువైన పార్లమెంట్ సమయం తొలిరోజు, మలిరోజు ఢిల్లీ కాలుష్యంలో కలిసి పోయాయి. సర్ ద్వారా నకిలీ, చనిపోయిన వారి ఓట్లను తొలగిస్తే విపక్షాలకు అభ్యంతరం ఎందుకన్నది మొదట చర్చించాలి. దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారు ఇక్కడ ఓటు ఎలా పొందారన్నది రెండో ప్రశ్న. ఈ రెండింటికీ విపక్షాల వద్ద సమాధానం లేదు. ఒక రాజ్యంగా సంస్థ ఎన్నికల సంఘం చేపట్టిన ప్రక్రియను అడ్డుకోవడం రాజ్యాంగాన్ని వ్యతిరేకించడమే అవుతుంది. రాజ్యాంగ బుక్‌ను పట్టుకుని ఊరేగుతున్న రాహుల్, ఆయన అనుచరగణానికి ఇది కూడా తెలియకపోవడం మూర్ఖత్వంగానే చూడాలి. రాజ్యాంగ ప్రసాదించిన హక్కుల గురించి మాట్లాడుతున్న రాహుల్ పరివారం దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలి. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తక్కువ చేసి మాట్లాడడం, వారు చేసే ప్రక్రియలను అడ్డుకోవడం రాజ్యాంగ రక్షణ అవుతుందా అన్నది రాహుల్ చెప్పాలి. ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎవరి ఓటయినా గల్లంతయితే నిలదీయా లి. ఇప్పటికే సుప్రీం గడప దొక్కిన రాహుల్ ఒక్క ఓటుపైనా అఫిడవిట్ దాఖలు చేసి ఆధారాలు చూపలేక పోయారు. బీహార్‌లో ఓటమి అన్నది రాహుల్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. ఇవన్నీ కూడా తెలిసి చేస్తున్నవే తప్ప మరోటి కాదు. ఇందులో ప్రజలపై వారికి ఎలాంటి ప్రేమా లేదు. కేవలం అధికార దాహంతో చేస్తున్నవే. అలా కానట్లయితే పార్టమెంటులో చర్చకు నోటీస్ ఇచ్చి,



తగిన సమయంలో చర్చించవచ్చు. కానీ అలా చేయడం లేదంటే..రచ్చ చేయడం వారి లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవల చనిపోయిన వారి ఆధార్ నంబర్లు దాదాపు 2కోట్లను ఉడాయ్ రద్దు చేసింది. అంటే అది తప్పుచేసినట్లుగా భావించాలా? చనిపోయిన వారి ఓట్లు, ఊరుమారిన వారి ఓట్లు, అక్రమంగా దేశంలో ఓటర్లుగా నమోదైన విదేశీయుల ఓట్లను అలాగే ఉంచమంటారా అన్నది రాహుల చెప్పాలి. నిజానికి అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాహుల్ చేస్తున్న యాగీలో భాగమే ఈ ఓటు రచ్చ. ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను పక్కన పెట్టి తొలిరోజే పార్లమెంటరీ సాంప్రదాయాలను ప్రతిపక్షాలు తుంగలో తొక్కాయి. ఫలితంగా లోక్‌సభ వరుసగా రెండ్రోజులు పూర్తిగా స్తంభించిపోయింది. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఇది ఇలాగే కొనసాగుతుంది తప్ప కొత్తగా వీరినుంచి ఆశించడానికి ఏమీ ఉండదు. ఎందుకంటే..ఎస్ఐఆర్‌పై పార్లమెంటు దద్దరిల్లింది. ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభలో వాయిదాల పర్వం నడిచింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసాం..అని చెప్పుకోవడానికి తప్ప మరోటి కాదు. అందుకే తొలిరోజే.. ఎస్ఐఆర్‌పై చర్చించాలని పట్టుపడుతూ ప్రతిపక్ష సభ్యులు సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు. ఇలా వారు అధికారంలో ఉ న్నప్పుడు బిజెపి కూడా చేసిన తతంగమే. ఇది కూడా తమ పోరాటంగా వారు భావిస్తున్నారు. పార్లమెంటు ను స్తంభింప చేయడం అన్నది ఓ విజయంగా భావిస్తున్నారు. సర్‌పై ఎలాగూ ప్రభుత్వం వెంటనే చర్చకు అనుమతించదు. ఎందుకంటే వాయిదా తీర్మానం అన్నది కొంపలు మునిగే సమయంలో మాత్రమే అనుమతిస్తారు. అందుకే విపక్షాలు ఇచ్చిన తీరర్మానాన్ని స్పీకర్ ఓంబిర్లా తిరస్కరించడంతో వేదిక వద్దనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్ఐఆర్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయొద్దంటూ నినదించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అన్ని అంశాలపై చర్చకు సిద్ధమే నని స్పష్టం చేశారు. ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదని స్పష్టం చేశారు.. ఇలా రెండోరోజూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది. గతంలో ఆదానీ విసయంలో కూడా ఇలాగే చేశారు. పార్లమెంట్‌ను స్తంభింప చేయడం విజయమనుకుంటే ప్రజలకు జవాబు చెప్పాలి. పార్లమెంట్ అన్నది ప్రజల సొత్తు. కవలం 20,30 మంది ఎంపిలది కాదని గుర్తించాలి. ప్రతిపక్షాలు ఎస్ఐఆర్ అంశంపై అత్యవసర చర్చకు డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల డిమాండ్‌ను పరిశీలిస్తున్నామని, అత్యవసర చర్చ సాధ్యం కాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చెప్పారు. అయినా ఆందోళన చేస్తున్నారంటే రాజకీయం తప్ప మరోటి కాదు. ఇలాంటి విపక్షాల వల్లనే పార్లమెంటులో ఏ సమస్యా చర్చకు రావడం లేదు. ప్రభుత్వం కూడా ఇదే కోరుకుంటోంది. చర్చలు జరిగితే వారి వ్యవహారం కూడా బయట పడుతుంది. అయితే చర్చల కోసం సక్రమమైన పద్ధతిలో విపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించనంత కాలం రచ్చ సాగుతూనే ఉంటుంది.

# కర్నాటకలో బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు

## డికె ఇంటికి వచ్చి అల్పాహారం చేసిన సిద్దు -అధిష్టానం కోరుకుంటే డికె సిఎం అవుతారని కామెంట్



బెంగళూరు, డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)

కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ ఊహాగానాల వేళ బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు తెరపైకి వచ్చాయి. సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారం వేళ రెండు రోజుల క్రితం సీఎం సిద్ధరామయ్య నివాసానికి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా ఇప్పుడు డీకే ఇంటికి సీఎం సిద్ధూ బ్రేక్‌ఫాస్ట్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన ఇంటికి వచ్చిన సీఎంకు డీకే ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లో పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది కర్ణాటకలో సీఎం సీటుపై రగడ కొనసాగుతున్న వేళ.. మరోసారి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. మంగళవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి సీఎం సిద్ధరామయ్య వెళ్లారు. అనంతరం డీకే శివకుమార్‌కు సీఎం పదవిపై సిద్ధరామయ్య మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం ఎప్పుడు ఆదేశిస్తే.. అప్పుడే డీకే సీఎం అవుతారన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలే పార్టీ ప్రధాన లక్ష్యమని ఇరువురు నేతలు పేర్కొన్నారు. అల్పాహారం అనంతరం డీకేతో అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, రైతుల సమస్యలు సహా పలు ఇతర విషయాలపైనా చర్చించినట్లు సిద్ధరామయ్య తెలిపారు. ఈ విషయాల్లో చర్చలు జరపడానికి పార్టీ హైకమాండ్ పిలిస్తే తాము ఇద్దరం దిల్లీకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంలోని నేతలంతా ఐక్యంగా ఉన్నామని.. రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి పని చేస్తున్నామన్నారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. డిసెంబర్ 8న కాంగ్రెస్ ఎంపీల సమావేశం నిర్వహించడానికి ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇటీవల డీకే శివకుమార్ సిద్ధరామయ్య నివాసానికి వెళ్లి.. అల్పాహారం చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఇరువురు మీడియాతో మాట్లాడుతూ.. నాయకత్వ మార్పుపై కొద్ది రోజులుగా అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. ఇందులోభాగంగానే నేడు మరోసారి డీకే నివాసంలో భేటీ అయ్యారు.

------------

# పార్టీ బలోపేతమే లక్ష్యం..

## టీడీపీ ఎంపీపీలకు శిక్షణ పూర్తి

అమరావతి, డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)



తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఎంపీపీల శిక్షణా తరగతులు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగింది.

శిక్షణలో భాగంగా రెండో రోజు పలు కీలక అంశాలపై పార్టీ సీనియర్ నేతలు ఎంపీపీలకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల అమలు, కార్యకర్తలకు పార్టీ అందిస్తున్న బీమా, సాధికారత, సోషల్ మీడియా, టెక్నాలజీ, 'మై టీడీపీ' యాప్ వినియోగం వంటి అంశాలపై ఎమ్మెల్యేలు కూన రవికుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాధవి రెడ్డి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తదితరులు అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెషన్‌లో వైసీపీ చేసే తప్పుడు ప్రచారాలను ఎలా తిప్పికొట్టాలనే అంశంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోత్స్న మండల స్థాయి నాయకులకు వివరించారు. ఈ శిక్షణా తరగతుల్లో మంత్రులు, మాజీ మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, పలువురు సీనియర్ నేతలు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ.. క్యాడర్ నుంచి నాయకులుగా ఎదిగేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారి విశ్వసనీయతను పొందాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంతో పనిచేసి, పార్టీ సుదీర్ఘకాలం అధికారంలో ఉండేలా చూడటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

# పవన్ చేతబడి మాంత్రికుడిలా మాట్లాడుతున్నారు

## : పేర్ని నాని




అమరావతి,డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓ చేతబడి మాంత్రికుడిలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోవడానికి 'కళ్ల దిష్టి' తగలడమే కారణమని పవన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మంగళవారం ఘాటుగా స్పందించారు. డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి మూఢనమ్మకాలను ప్రచారం చేయడం దారుణమని, ఆయన హోదా ఏమిటో స్పష్టం చేయాలని సవాల్ విసిరారు."పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా మాట్లాడారా, లేక చేతబడి మాంత్రికుడి హోదాలో మాట్లాడారా? అసలు దిష్టి తగలడం అంటే ఏమిటి? రాష్ట్ర విభజన జరిగి తెలంగాణ ఏర్పడటమే దిష్టి తగలడమా? పవన్‌కు చేతబడి విద్యలు కూడా తెలుసేమో" అంటూ పేర్ని నాని ఎద్దేవా చేశారు. టెక్నాలజీ ఇంతగా అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో కూడా దిష్టి, మంత్రాలు, చేతబడులు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే శాస్త్రవేత్తలతో ఒక కమిటీ వేసి, కొబ్బరి చెట్లకు సోకిన వ్యాధిని గుర్తించి, వాటిని బతికించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల జీవనోపాధిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు.

పరిపాలనపై దృష్టి సారించకుండా పవన్ కల్యాణ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని నాని విమర్శించారు. తెలంగాణలో రైతులు ఏపీతో పోటీపడి వరి, ఉద్యానవన పంటలు పండిస్తుంటే, ఇక్కడ మాత్రం పాలకులు ఇలా మాంత్రిక ప్రసంగాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కేవలం తమపై ఉన్న కేసులను మాఫీ చేసుకోవడానికి, దోచుకోవడానికే అధికారంలోకి వచ్చారని ఆరోపించారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ వ్యక్తిగత ఇమేజ్‌ను కూడా నాని టార్గెట్ చేశారు. "పవన్ కల్యాణ్ సినిమాలకు మ్యాట్నీ షోలకు కూడా జనం వెళ్లడం లేదు. ఆయనను నమ్మి సినిమాలు తీసిన నిర్మాతలు రోడ్డున పడ్డారు. ఇప్పటికీ ఆ సినిమాలకు సంబంధించిన జీఎస్టీ కూడా కట్టలేదు" అని ఆరోపించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ చేసిన దుర్మార్గపు ప్రచారాలను ప్రజలు నమ్మారని, అయితే ఇప్పుడు వారి మోసాన్ని గ్రహించారని, తగిన సమయంలో కచ్చితంగా గుణపాఠం చెబుతారని పేర్ని నాని హెచ్చరించారు. మొత్తంగా పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ఆయన అపరిపక్వతకు, పరిపాలనపై అవగాహన లేమికి నిదర్శనమని నాని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో పేర్ని నాని ముఖ్యమంత్రి చంద్రబాబుపైనా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశంలో తప్పుడు, దిగజారుడు రాజకీయాలు చేయడంలో చంద్రబాబు దిట్ట అని, ఎప్పటికప్పుడు వింత పోకడలతో ముందుకెళతారని మండిపడ్డారు. గతంలో ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లేవారని, కానీ ఇప్పుడు చంద్రబాబు డబ్బులిచ్చి పదవులు కొనుక్కునే కొత్త సంప్రదాయానికి తెరలేపారని ఆరోపించారు. ముందుగానే బేరం కుదుర్చుకుని, అడ్వాన్సులు ఇచ్చి రాజీనామాలు చేయించి, ఆ తర్వాత వారికి పదవులు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్టీఆర్ హయాం నుంచే చంద్రబాబుకు కుట్ర రాజకీయాలు అలవాటని, ప్రజాస్వామ్యం, విలువలను ఆయన పట్టించుకోరని దుయ్యబట్టారు.

ఇక, చంద్రబాబు తనపై ఉన్న కేసుల విషయంలో అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పేర్ని నాని ఆరోపించారు. వైద్యం చేయించుకోకపోతే చనిపోతానంటూ బెయిల్ తెచ్చుకుని ఇప్పటికీ ఆసుపత్రికి వెళ్లలేదని, అధికారులను బెదిరించి కేసులు మాఫీ చేయించుకుంటున్నారని విమర్శించారు. అంతేకాకుండా, అమరావతిని చంపేసింది చంద్రబాబేనని, ఈ కుట్ర వెనుక ఉన్నది ఆయనేనని రాజధాని రైతులే అంటున్నారని పేర్కొన్నారు. పరిశ్రమలన్నీ వైజాగ్‌కు తరలిపోతుంటే అమరావతిలో భూముల ధరలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చింది కేవలం దోచుకోవడానికేనని, దోచిన సొమ్మును దుబాయ్‌లో దాచుకుంటున్నారని ఆరోపించారు. దొంగ సర్టిఫికెట్ తెచ్చుకున్నంత మాత్రాన చంద్రబాబు పునీతుడు కాలేరని, కచ్చితంగా ఆయనపై ప్రకృతి తిరగబడుతుందని, అప్పుడు ఇదే కోర్టులు ఆయన్ను జైలుకు పంపుతాయని పేర్ని నాని స్పష్టం చేశారు.

# ఎత్తు 3 అడుగులు...

## న్యాయపోరాటం చేసి డాక్టర్ అయ్యాడు!

**మూడడుగుల ఎత్తు ఉన్నప్పటికీ వైద్యుడిగా మారిన గణేశ్ బరయ్యా**

**పొట్టిగా ఉన్నాడన్న కారణంతో ఎంబీబీఎస్ సీటు నిరాకరించిన వైద్య మండలి**

**హైకోర్టులో ఓడినా సుప్రీంకోర్టులో పోరాడి సాధించిన విజయం**

**ప్రస్తుతం ప్రభుత్వ వైద్యుడిగా ప్రజలకు వైద్య సేవలు**



భావ్‌నగర్ (గుజరాత్),డిసెంబర్ 02,( రిపబ్లిక్ న్యూస్)

శరీరానికి అంగవైకల్యం అడ్డుకాదని, సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు డాక్టర్ గణేశ్ బరయ్యా. కేవలం మూడడుగుల ఎత్తు మాత్రమే ఉన్న అతడు, వైద్యుడిగా సేవలందించాలన్న తన కలను న్యాయపోరాటం చేసి మరీ నెరవేర్చుకున్నాడు. ఎన్నో అవమానాలు, తిరస్కరణలు ఎదురైనా వెనకడుగు వేయకుండా, నేడు ప్రభుత్వ వైద్యుడిగా ప్రజలకు సేవ చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు.

గుజరాత్‌కు చెందిన గణేశ్ 2004లో గ్రోత్ హార్మోన్ లోపంతో జన్మించాడు. చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలని కలలు కన్నాడు. నీట్ పరీక్షలో మంచి మార్కులు సాధించినప్పటికీ, అతడి ఎత్తు కేవలం 3 అడుగులు మాత్రమే ఉండటంతో భారత వైద్య మండలి (ఎంసీఐ) ఎంబీబీఎస్ అడ్మిషన్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఎంసీఐ నిర్ణయాన్ని సవాలు చేస్తూ గణేశ్ మొదట గుజరాత్ హైకోర్టును ఆశ్రయించాడు. అక్కడ అతడికి నిరాశే ఎదురైంది. అయినా పట్టువదలకుండా, సుప్రీంకోర్టు తలుపు తట్టాడు. గణేశ్ పట్టుదలను, ప్రతిభను గుర్తించిన సర్వోన్నత న్యాయస్థానం, అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో అతడి వైద్య విద్యకు మార్గం సుగమమైంది. సుప్రీంకోర్టు తీర్పుతో 2019లో భావ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో గణేశ్ ఎంబీబీఎస్ సీటు పొందాడు. విజయవంతంగా కోర్సు పూర్తి చేసి, ప్రస్తుతం ప్రభుత్వ వైద్యుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ తన లక్ష్యాన్ని చేరుకున్నారు.

# ‘మోగ్లీ 2025’ ట్రైలర్ విడుదల..

## ఆకట్టుకున్న సుమ తనయుడు రోషన్




ప్రముఖ యాంకర్ సుమ కనకాల తనయుడు, యువ నటుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘మోగ్లీ 2025’. ఈ సినిమా విడుదల తేదీని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్నట్టు తెలుపుతూ, సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. జాతీయ అవార్డు గ్రహీత, ‘కలర్ ఫోటో’ ఫేమ్ సందీప్ రాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. విడుదలైన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమాలో రోషన్ కనకాల సరసన సాక్షి సాగర్ మదోల్కర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, వైవా హర్ష కీలక పాత్రలో కనిపించనున్నారు. టాలీవుడ్ యువ సంగీత సంచలనం కాలా భైరవ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. వినూత్నమైన కథాంశంతో వస్తున్న ఈ సినిమాతో రోషన్ మంచి విజయాన్ని అందుకుంటాడని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.



# హిందీలో స్టార్‌డమ్ చూపిస్తేనే గౌరవం

ఇస్తారని వ్యాఖ్య లేకపోతే కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా దొరకదని విమర్శ

భాషతో సంబంధం లేకుండా పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ బాలీవుడ్ పనితీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందీ, మలయాళ చిత్ర పరిశ్రమల మధ్య పని సంస్కృతిలో చాలా వ్యత్యాసం ఉందని ఆయన అన్నారు. హిందీలో పెద్ద స్టార్ అనిపించుకోకపోతే తీవ్రమైన నిర్లక్ష్యానికి గురికావాల్సి వస్తుందని తన అనుభవాలను పంచుకున్నారు. ఓ తాజా ఇంటర్వ్యూలో దుల్కర్ మాట్లాడుతూ.. “బాలీవుడ్‌లో నటించేటప్పుడు, నేను స్టార్ అని అందరినీ నమ్మించాల్సి వచ్చేది. నా చుట్టూ ఇద్దరు వ్యక్తులు ఎప్పుడూ ఉండేవారు. మనం లగ్జరీ కారులో వస్తేనే మనల్ని స్టార్‌గా గుర్తిస్తారు. అలా లేకపోతే సెట్‌లో కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా ఇవ్వరు, మానిటర్ చూడటానికి కూడా స్థలం కేటాయించరు” అని అన్నారు. 2018లో ‘కార్వాన్’ చిత్రంతో దుల్కర్ హిందీ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. మలయాళ చిత్ర పరిశ్రమ ఇందుకు పూర్తి భిన్నంగా ఉంటుందని దుల్కర్ వివరించారు. “మా ఇండస్ట్రీలో సినిమాలకు ఎక్కువ ఖర్చు ఉండదు. ఇక్కడ లగ్జరీకి ఎవరూ ప్రాధాన్యం ఇవ్వరు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో షూటింగ్ చేస్తాం. చాలా వస్తువులు ఇంటి నుంచే తెచ్చుకుంటాం” అని రెండు పరిశ్రమల మధ్య ఉన్న తేడాను స్పష్టం చేశారు. ఇక దుల్కర్ సినిమాల విషయానికొస్తే, ఆయన ఇటీవలే ‘కాంత’ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా డిసెంబర్ 12 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానున్నట్లు తెలుస్తోంది.



# మరణాలను మీమ్స్‌గా మార్చడం పాపం

## : జాన్వీ కపూర్ ఆవేదన

అతిలోక సుందరి, దివంగత శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో నెలకొన్న ఓ దారుణమైన ధోరణిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖుల మరణాలను సైతం వినోదం కోసం మీమ్స్‌గా మార్చే సంస్కృతిపై ఆమె తీవ్రంగా స్పందించారు. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ తీరు మానవ నైతికతను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తన తల్లి శ్రీదేవి మరణం గురించి మాట్లాడాల్సి వచ్చిన ప్రతీసారి ఎంతో జాగ్రత్తగా ఉంటానని జాన్వీ తెలిపారు. “అమ్మ మరణాన్ని అడ్డం పెట్టుకుని పబ్లిసిటీ సంపాదించుకోవాలని చూస్తున్నానని ప్రజలు అనుకుంటారేమోనన్న భయంతో చాలాసార్లు ఆ విషయంపై మాట్లాడటానికే వెనుకాడాను. ఆ సమయంలో నేను అనుభవించిన బాధ, భావోద్వేగాలు పూర్తిగా వ్యక్తిగతమైనవి. వాటిని మాటల్లో చెప్పలేను” అని ఆమె తన ఆవేదనను పంచుకున్నారు. ప్రస్తుత జర్నలిజం, సోషల్ మీడియా తీరు ప్రమాదకరంగా మారుతోందని జాన్వీ అన్నారు. “ఇటీవల ధర్మేంద్ర గారు చనిపోయారంటూ వదంతులు సృష్టించి, దానిపైనా మీమ్స్ చేశారు. ఒకరి మరణాన్ని మీమ్‌గా మార్చడం ఎంతో పాపం. ఈ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది” అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

2018 ఫిబ్రవరి 24న దుబాయ్‌లోని ఓ హోటల్‌లో బాత్‌టబ్‌లో ప్రమాదవశాత్తు పడి శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆ విషాదం జరిగిన కొద్ది నెలలకే జాన్వీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. తల్లిని కోల్పోయిన బాధలో ఉన్న తమ కుటుంబాన్ని మీడియా ప్రశ్నలు, సోషల్ మీడియా మీమ్స్ మరింత వేదనకు గురిచేశాయని ఆమె గుర్తుచేసుకున్నారు.

# యానిమల్ ఛాన్స్ వచ్చివుంటే తిరస్కరించే దాన్ని

## : రసిక దుగల్




బాలీవుడ్ నటి రసిక దుగల్ మరోసారి తన సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచింది. పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే సినిమాలను తాను ఎప్పటికీ అంగీకరించబోనని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో భారీ విజయం సాధించిన 'యానిమల్' వంటి సినిమా ఆఫర్ తనకు వస్తే తాను 'నో' చెప్పేదానినని తెలిపింది. 'మిర్జాపూర్', 'ఢిల్లీ క్రైమ్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రసిక దుగల్.. సినిమాలను ఎంచుకునే విషయంలో తన విధానాన్ని తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. నేను ఎంచుకునే ప్రతి సినిమా యొక్క రాజకీయాలు నాకు చాలా ముఖ్యం. కేవలం పైపైన చూడడం కాకుండా, అది నా నిర్ణయాలకు మూలస్తంభంగా నిలుస్తుంది. ఒకవేళ నాకు 'యానిమల్' వంటి సినిమాలో అవకాశం వచ్చి ఉంటే దానికి నేను ఖచ్చితంగా 'నో' చెప్పేదాన్ని. ఎందుకంటే పితృస్వామ్యాన్ని ప్రోత్సహించే ప్రాజెక్ట్‌ను నేను ఒకరోజు అంగీకరిస్తానేమోననేదే నా అతిపెద్ద భయం అని రసిక దుగల్ అన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

----------

# బాహుబలి నిర్మాతలతో రామ్..

## కెరీర్ లోనే ఫస్ట్ టైమ్ ఇలా!




: ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని అంటేనే మాస్ స్టెప్పులు, లవర్ బాయ్ లుక్స్ గుర్తొస్తాయి. ‘ఇస్మార్ట్’ ఎనర్జీతో బాక్సాఫీస్ ను షేక్ చేయడం అతని స్టైల్. అయితే ఎప్పుడూ ఒకే రకమైన కథలు చేస్తే కిక్ ఏముంటుంది? అందుకే ఈసారి రామ్ రూటు మార్చారు. ఆడియెన్స్ ను ఎంటర్టైన్ చేయడం మాత్రమే కాదు, ఈసారి సీటు అంచుల మీద కూర్చోబెట్టి భయపెట్టడానికి రెడీ అవుతున్నారు. ప్రస్తుతం ‘ఆంధ్రా కింగ్ తాలూకా’ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న రామ్, తన తర్వాతి సినిమా కోసం ఒక షాకింగ్ డెసిషన్ తీసుకున్నారు. రొటీన్ కమర్షియల్ సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి, కెరీర్ లోనే మొట్టమొదటిసారిగా ఒక ‘హార్రర్’ కథను ఎంచుకున్నారు. రామ్ పోతినేని హార్రర్ సినిమా చేయడం అంటేనే ఒక సెన్సేషన్. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఏంటంటే.. ఈ సినిమాను నిర్మిస్తోంది సాక్షాత్తూ బాహుబలి లాంటి దృశ్యకావ్యాలను అందించిన ‘ఆర్కా మీడియా వర్క్స్’. ఇండియాలోనే టాప్ ప్రొడక్షన్ హౌస్ గా పేరున్న ఆర్కా మీడియా, రామ్ తో సినిమా చేస్తుందంటే ఆ స్కేల్ ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇంత పెద్ద బ్యానర్, స్టార్ హీరో కాంబినేషన్ లో సినిమా అంటే బడా డైరెక్టర్ ఉంటారని అనుకోవడం సహజం. కానీ ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. ఈ సినిమాతో ‘కిషోర్’ అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. ఒక డెబ్యూ డైరెక్టర్ చెప్పిన కథకు రామ్, ఆర్కా నిర్మాతలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటే ఆ స్క్రిప్ట్ లో విషయం ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో విరుపాక్ష లాంటి సినిమాలు హార్రర్ జానర్ లో టాలీవుడ్ స్థాయిని పెంచాయి. ఇప్పుడు రామ్ లాంటి స్టార్ హీరో ఈ జానర్ లోకి రావడం కచ్చితంగా మంచి విషయమే. కొత్త దర్శకుడు కిషోర్ ఈ కథను కేవలం భయపెట్టడానికే కాకుండా, ఒక బలమైన ఎమోషన్ తో రాసుకున్నారని ఇన్ సైడ్ టాక్. ‘ఆంధ్రా కింగ్ తాలుకా’లో ఎమోషనల్ గా టచ్ చేసిన రామ్, నెక్స్ట్ ఆర్కా మీడియా ప్రాజెక్ట్ తో ఆడియెన్స్ లో భయం పుట్టించడానికి సిద్ధమయ్యారు. అధికారిక ప్రకటనతో పాటు మరిన్ని వివరాలు త్వరలోనే బయటకు రానున్నాయి.

# అడల్ట్ కామెడీతో సైక్ సిద్దార్థ

టాలీవుడ్ యువ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైక్ సిద్దార్థ'. మిలాంటి యువకుడి కథ అనేది ఉపశీర్షిక. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తుంది. ఎక్కువగా బూతులతోనే ట్రైలర్‌ను నింపేశారు.

------------

